## చెక్కులు అందజేసిన మాజీ ఎమ్మెల్యే



సిఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేస్తున్న మాజీ ఎమ్మెల్యే చింత ప్రభాకర్

**కంది, డిసెంబరు 29, ప్రభాతవార్త:** అనారోగ్యంతో అవస్థలు పడుతున్న పేదలకు మెరుగైన చికిత్స అందుకునేందుకు గురువారం సంగారెడ్డి మాజీ శాసన సభ్యులు, చేనేత కార్పోరేషన్ చైర్మన్ చింత ప్రభా కర్ బాధితులకు ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు అందచేశారరు. మండల కేంద్రమైన కంది గ్రామానికి చెందిన జి భాగ్యమ్మకు 60వేలు, టి లావణ్యకు 60 వేలు, సిహెచ్ మహేందర్‌కు 27వేల 5వందల రూపాయల ఎల్ఓసిలను అందచేశారు. కార్యక్రమంలో జడ్పీటిసి సభ్యులు కొండల్‌రెడ్డి, కంది మాజీ సర్పంచ్ శంకర్‌గౌడ్, బిఆర్ఎస్ మైనార్టీ నాయకులు ఖాజాఖాన్, నాయకులు మధుసూదన్‌రెడ్డి, నందు కిశోర్, జి సత్య, సురేష్‌నాయక్, గోపి, శేషనాథ్, జాని పాష తదితరులు పాల్గొన్నారు.

మెదక్ | సంగారెడ్డి | సిద్దిపేట

వార్త

## టేబుల్ టెన్నిస్ క్రీడాకారుల ఎంపిక

**మెదక్ మున్సిపాలిటీ, డిసెంబర్29 ప్రభాతవార్త:**
ఉమ్మడి మెదక్ జిల్లా టేబుల్ టెన్నిస్ క్రీడాకారుల ఎంపిక ఈ నెల 31వ తేదీన మెదక్ పట్టణంలోని గుల్షన్ క్లబ్ ఇండోర్ హాలు నందు నిర్వహించనున్నట్లు టేబుల్ టెన్నిస్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు వి. రమణరాజు, కె. ప్రభులు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి గల బాల బాలికలు వారి యొక్క పుట్టిన తేదీ ధృవపత్రాలతో ఉదయం 9.00 గంటలకు గుల్షన్ క్లబ్ ఆవరణలో నిర్వాహకులను సంప్రదించాలని వారు తెలిపారు. బాల బాలికలకు అండర్-15, అండర్-19 తో పాటు పురుషులు, మహిళల విభాగాలలో పోటీలను నిర్వహిస్తామని తెలిపారు. ఇతర వివరాలకు నిర్వాహకులు అనిల్, రవితేజలను 9014279291, 9133668875 ఫోన్ నెంబర్లలో సంప్రదించాలని వారు కోరారు.



సమావేశంలో నియామక పత్రాన్ని అందజేస్తున్న దృశ్యం

## వచ్చే ఎన్నికల్లో సంగారెడ్డిలో టిజిఎఫ్ జెండా ఎగురవేస్తాం

### -టిజిఎఫ్ ఉమ్మడి మెదక్ జిల్లా ఇంచార్జీగా బ్రహ్మాజీ
### -టిజిఎఫ్ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు దొడ్ల వెంకట్

**సదాశివపేట, డిసెంబర్ 29, ప్రభాతవార్త:**
సదాశివపేట పట్టణ కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన సమావేశంలో తెలంగాణ గ్రాడ్యుయేట్స్ ఫోరం రాష్ట్ర అధ్యక్షులు దొడ్ల వెంకట్ మాట్లాడుతూ గత ఎమ్మెల్యే గానీ ప్రస్తుత ఎమ్మెల్యే ఇద్దరు సంగారెడ్డి నియోజకవర్గానికి చేసింది ఏమీ లేదని అసమర్థులను గెలిపిస్తే ఇలాగే ఉంటుందని రాబోయే ఎన్నికల్లో సమర్థవంతమైన నాయకుణ్ణి ఎమ్మెల్యేగా గెలిపించుకోవాలని టిజిఎఫ్ తరపున సంగారెడ్డి నియోజకవర్గంలో పోటీలో ఉంటామని మరోసారి స్వార్థపరులను గెలిపించుకోవద్దని ఆయన అన్నారు. అంతే కాకుండా ఒక విద్యావంతున్ని తెలిపిస్తే తన పదవి కాలంలో దాదాపు ఐదు వేల కోట్ల రూపాయల అభివృద్ధి చేసి చూపిస్తాడని గత ఎమ్మెల్యేలపై ప్రజలకుయ నమ్మకం పోయిందని ఆయన అన్నారు. అనంతరం టిజిఎఫ్ ఉమ్మడి మెదక్ జిల్లా ఇంచార్జిగా బ్రహ్మాజీని నియామించడం జరిగిందన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కొత్త బస్వరాజ్ పాటిల్, చైర్మన్ వెంకట్‌రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి సోమేష్‌లతో పాటు వీరేష్, సందీప్‌పాటిల్ తదితరులు పాల్గొన్నారు.

## మాజీ మంత్రికి ఘన నివాళులు



మాజీ మంత్రి ఫరీదుద్దీన్‌కు నివాళులు అర్పిస్తున్న బిఆర్ఎస్ నాయకులు

**న్యాల్‌కల్, డిసెంబరు 29, ప్రభాతవార్త:** మాజీ మంత్రి, ఎమ్మెల్సీ స్వర్గీయ మహమ్మద్ ఫరీదుద్దీన్ మొదటి వర్ధంతిని మండల కేంద్రమైన న్యాల్‌కల్‌లో గురువారం బిఆర్ఎస్ నాయకులు, ప్రజాప్రతినిధులు అశ్రునయనాలతో జరుపుకు న్నారు. మండల కేంద్రమైన న్యాల్‌కల్‌లోని బస్టాండ్ ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఫరీదుద్దీన్ చిత్ర పటానికి పూజా కార్యక్రమాలు నిర్వహించి ఘనంగా నివాళులు అర్పించారు. మహ్మద్ ఫరీదుద్దీన్ మండలాభివృద్ధికి అందించిన సేవలను ఈ సందర్భంగా పలువురు కొనియాడారు. మొదటి వర్ధంతిని పురష్కరించుకుని అన్నదాన కార్యక్రమం, గ్రామంలో పండ్ల పంపిణి కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో జడ్పీటిసి సభ్యులు బోడ స్వప్న, గ్రామ సర్పంచ్ శివశంకరయ్యస్వామి, బిఆర్ఎస్ మాజీ మండల అధ్యక్షులు ఎ నర్సింహారెడ్డి, వైస్ ఎంపిపి అధ్యక్షులు గౌసోద్దిన్, మండల సర్పంచులు ఫోరం అధ్యక్షులు రవికుమార్, ప్రజాప్రతినిధులు, నాయకులు రత్నం, రహీం, హద్నూర్ సొసైటీ డైరెక్టర్ యంఆర్ ప్రవీణ్‌కుమార్, సత్యనారాయణ సున్నపు, మఠం శివుస్వామి, మహిపాల్, చంద్రశేఖర్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, రాజేందర్‌రెడ్డి, సంజీవ్, ఇసాం, మక్సూద్ టైలర్, సంగమేశ్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## వడ్డిలో కర్డెన్ సెర్చ్.. ఉల్లిక్కి పడ్డ గ్రామస్థులు



వడ్డిలో కర్డెన్ సెర్చ్ నిర్వహిస్తున్న డిఎస్‌పి రఘు

**న్యాల్‌కల్, డిసెంబరు 29, ప్రభాతవార్త:** అప్పుడు తెలవారుతోంది, పొద్దస్తమానం పనులు చేసి అలసివేసారిన గ్రామస్థులు గాడ నిద్ర నుంచి మేల్కొంటున్న తరుణంలో ఇంటి తలుపులు శబ్దం కావడంతో కండ్లు తుడుచుకుంటూ ఒళ్లను విరుచుకుంటూ తలుపులు తీస్తే ఎదురుగా పోలీసులు... ఏం సార్ ఏమైందని అంటూ కంగారుగా ప్రశ్నలు వేసిన గ్రామస్థులకు కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం (కార్డెన్ సెర్చ్) అని తెలుసుకుని ఊపిరి పీల్చుకున్నారు మండలంలోని వడ్డి (తెలంగాణ సరిహద్దులోని)గ్రామస్థులు. గురువారం తెల్లవారు జాము డిఎస్‌పి రఘు ఆధ్వర్యంలో జహీరాబాద్ రూరల్ సిఐ నోముల వెంకటేశం, హద్నూర్, రాయికోడ్, ఝరాసంగం ఎస్ఐలు వినయ్‌కుమార్, ఏడుకొండలు, రాజేందర్‌రెడ్డిలతో పాటు ఆయా ఠాణాల ఏఎస్ఐ, పోలీసులు సిబ్బంది గ్రామంలో కార్డెన్ సెర్చ్ నిర్వహించారు. గ్రామంలోని ఇండ్ల పరిసరాల్లో ఉన్న వాహనాలను, ఇండ్లలోని ప్రజల విరాలను అడగి తెలుసుకున్నారు. గ్రామంలో సెర్చ్ అనంతరం ఈ సందర్భంగా డిఎస్‌పి రఘు గ్రామస్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రజలు దిచక్ర వాహనాలపై ప్రయాణించే ముందు విధిగా హెల్మెట్‌ను ధరించాలని సూచించారు. హెల్మెట్ ధరించకపోతే కలిగే కష్టనష్టాలపై ప్రజలకు అర్థమయ్యేలా వివరించారు. జహీరాబాద్ రూరల్ పరిధిలోని ఆయా ఠాణాల ఎస్ఐలు హెల్మెట్ ధరించని వారికి జరిమానాలు విధిస్తారని, అందుకు వాహన చోదకులు విధిగా హెల్మెట్ ధరించి, వాహనాలకు సంబంధించిన పత్రాలను అందుబాటులో పెట్టుకోవాలన్నారు. గ్రామ రాష్ట్ర సరిహద్దులో ఉన్నందుతన పొరుగు రాష్ట్రాల నుంచి వచ్చే ప్రజల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అపరిచితుల వద్ద వాహనాలను, వస్తువులను కొనుగోలు చేయకూడదన్నారు.

## ముక్కోటి ఏకాదశికి పటిష్టమైన ఏర్పాట్లు

**సిద్ధిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :** జిల్లా కేంద్రంలోని మోహినిపుర శ్రీ వేంకటేశ్వర స్వామి అలయంలో జనవరి 2న నిర్వహించే ముక్కోటి ఏకాదశికి పటిష్టమైన ఏర్పాట్లు చేస్తున్నట్లు అలయ ఈవో విశ్వనాథం, వంశపారంపర్య ధర్మకర్త, చైర్మన్ అమరేష్ విష్ణులు తెలిపారు. గురువారం వారు విలేకరులతో మాట్లాడుతూ ముక్కోటి ఏకాదశి సందర్భంగా మంత్రి హరీష్‌రావు చేతుల మీదుగా స్వామి వారికి బంగారు కిరీటాన్ని సమర్పించడం జరుగుతుందన్నారు. ముక్కోటి ఏకాదశి దినోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించడానికి తగు ఏర్పాట్లు చేయడం జరుగుతుందన్నారు. వైకుంఠ ద్వారం ద్వారా స్వామివారిని దర్శించుకోవడానికి వచ్చే భక్తుల కోసం 5 క్యూలైన్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. విఐపిలు, అధికారులు, ప్రజాప్రతినిధులకు ప్రత్యేకంగా క్యూ లైన్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ యేడు ఏలాంటి పాస్‌లు ఇవ్వడం లేదన్నారు. కరోనా వ్యాధి మళ్లి ప్రపంచ వ్యాప్తంగా విస్తరిస్తున్న క్రమంలో భక్తులు మాస్కులు ధరించాలన్నారు. సమావేశంలో గోవర్ధన వెంకట నరసింహాచార్యులు, అయిత పురుషోత్తం, తడిసిన రమాదేవి, అందే శ్రీనివాస్‌రెడ్డి, గందే సుభాష్, ప్రతాప్, నిర్మల, కోటేష్, రమణమ్మ, వెంకటేశ్వర్లు, గుండు రవితేజ, మాంకాల రవి తదితరులు పాల్గొన్నారు.

# ఘనపూర్ ఆనకట్ట కింది భూములకు సాగునీరు

### అదనపు కలెక్టర్ రమేష్

**మెదక్ అర్బన్, డిసెంబర్29 ప్రభాతవార్త:**
ప్రస్తుత యాసంగి సీజన్‌లో మధ్య తరహా నీటి పారుదల ప్రాజెక్టు అయిన ఘనపూర్ ప్రాజెక్టు ఆనకట్ట క్రింద ఉన్న 21,625 ఎకరాలకు జనవరి 13 నుండి ఏప్రిల్ రెండవ వారం వరకు విడతల వారీగా సాగునీటిని అందించనున్నామని అదనపు కలెక్టర్ రమేష్ తెలిపారు. గురువారం తన ఛాంబర్‌లో ఏర్పాటు చేసిన నీటి పారుదల సలహా బోర్డు సమావేశంలో ఇఫ్కో డైరెక్టర్ దేవేందర్‌రెడ్డితో కలిసి ఇంజనీరింగ్ అధికారులు, బోర్డు సభ్యులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జనవరి 18న మాఘ అమావాస్య సందర్భంగా ఏడుపాయలకు వచ్చే భక్తులను దృష్టిలో ఉంచుకొని సింగూరు నుండి ఘనపూర్ ప్రాజెక్టుకు 13న నీటిని విడుదల చేయాలని సమావేశం తీర్మాణించిందని అన్నారు. కాగా 8 నుండి 10 విడతల్లో సాగునీటిని అందించాలని తీర్మాణించింది. అదేవిధంగా జిల్లాలో 10 ట్యాంక్‌ల క్రింద 500 ఎకరాల పైన ఆయకట్టు కలిగిన 6,300 ఎకరాలకు చెరువుల ద్వారా సాగునీటిని అందించనున్నామని అన్నారు. ఇంకా ఎక్కడైనా నీటి పారుదల కాలువలు నిర్మించవలసి ఉన్నా, లైనింగ్ లేదా గౌడ్ వాల్ నిర్మించవలసిన పనులు గుర్తించి ఉపాధి హామీ పథకం క్రింద చేపట్టుటకు ప్రతిపాదనలు సమర్పించవలసిందిగా రమేష్ ఇంజనీరింగ్ అధికారులకు సూచించారు. గ్రామాలలో రైతులు ఇష్టం వచ్చినట్లు తూముల ద్వారా నీటిని అక్రమం వినియోగించకుండా తూముల ద్వారా నీటిని వదులుటకు అవసరమైన మనుషులను ఆ గ్రామంలోనే ఏర్పాటు చేసుకొనుటకు ఉన్నతాధికారులకు ప్రతిపాదనలు పంపాలని అదనపు కలెక్టర్ సూచించారు. నీటి విడుదలపై రైతులు సమాచారం తెలుసుకొనుటకు వీలుగా హెల్ప్‌లైన్ ఏర్పాటు చేయాలన్నారు. ఈ యాసంగి సీజన్‌లో రైతులకు సక్రమంగా సాగునీరు అందించడంలో ఉన్న లోటుపాట్లను గుర్తించి సరిచేయాలన్నారు. జిల్లాలో హల్దీవాగు, మంజీరా, చెరువుల, ట్యాంకులు నిండుకుండలా ఉన్నాయని, సాగునీటికి ఇబ్బంది లేదని అన్నారు. ఇఫ్కో డైరెక్టర్ దేవేందర్‌రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం వచ్చిన తరువాత మిషన్ కాకతీయ ద్వారా చెరువులు బాగుచేసుకుని నింపుకున్నామని, తద్వారా భూగర్భ జలాలు పెరిగి, విద్యుత్ వినియోగం కూడా తగ్గిందన్నారు. ఇంకా ఏ మండలంలో, ఏ గ్రామంలో భూగర్భ జలాలు తక్కువ ఉన్నాయో గుర్తిస్తే తగు చర్యలు తీసుకోవచ్చని సూచించారు. ఈ సమావేశంలో నీటి పారుదల శాఖ సూపరింటిండెంట్ ఇంజనీర్ యేసయ్య, ఈఈ శ్రీనివాస్‌రావు, ఆర్డీవో సాయిరాం, ఉద్యాన శాఖాధికారి నర్సయ్య, సీపీవో మహమ్మద్ ఖాసీం, బోర్డు సభ్యులు సభాష్‌రెడ్డి, నర్సింహారెడ్డి, రామకిషన్, రైతు బంధు సమితి జిల్లా అధ్యక్షులు సోములు, డిప్యూటీ ఇంజనీర్లు, సహాయ ఇంజనీరింగ్ అధికారులు, వ్యవసాయాధికారులు తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ రమేష్

# అర్హులకందని డబుల్‌బెడ్‌రూంలు

### -మున్సిపల్ కార్యాలయం ఎదుట బిజెపి ధర్నా

**హుస్నాబాద్, డిసెంబరు29, ప్రభాతవార్త :**
కొన్నేళ్ళుగా నిర్మిస్తున్న తెలంగాణ ప్రభుత్వం ప్రస్తుతం హడావుడిగా అసలైన అబ్ధిదారులకు అనా ్యయం తలపెట్టేలా అనర్హులైన అన్నీ ఉన్నోళ్ళకే ఈ డబుల్‌బెడ్‌రూం ఇళ్ళను కేటాయిస్తూ నిరుపేదలకు అన్యాయం తలపెడుతోందని నిరసిస్తూ అబ్ధిదారులతో కలిసి హుస్నాబాద్ భారతీయజనతాపార్టీ అధ్యక్షులు బత్తుల శంకర్‌బాబు సమక్షంలో హుస్నాబాద్ మున్సిపాలిటీ ఎదుట భారీ ధర్నా నిరసన కార్యక్రమాన్ని నిర్వహించింది. ఈ నిరసన కార్యక్రమంలో పాల్గొన్న పట్టణ అధ్యక్షులు బత్తుల శంకర్‌బాబు మాట్లాడతూ ఇక్కడి స్థానిక బిఆర్ఎస్ నాయకులతో కలిసి డబుల్‌బెడ్‌రూంఇళ్ళ కేటాయింపు అధికారులు సర్వే నిర్వహిస్తున్న క్రమంలో అధికార పార్టీ నాయకులతో కలిసి సర్వే నిర్వహించడం ఏంటో సర్వే అధికారులు తెలియచేయాలని బత్తుల శంకర్‌బాబు డిమాండ్ చేశారు. గూడు నీడలేక గోడు వెళ్ళబోసుకుంటున్న నిరుపేదలను కాదని అన్ని ఉన్న అంటే వాహనాలు స్థలాలు, భవనాలు కలిగిన పెద్దోళ్ళకే ఈ డబుల్‌బెడ్‌రూంఇళ్ళల్లో చోటు కల్పిస్తూ తప్పులతడకగా ఎంపిక చేసిన అధికారుల తీరుపై రాష్ట్ర, జిల్లా స్థాయి అధికారులు విచారణ జరిపించి నిజమైన అర్హులైన నిరుపేదలకు ఈ ఇళ్ళను కేటాయించాలని బత్తుల శంకర్‌బాబు డిమాండ్ చేశారు. హుస్నాబాద్ పట్టణంలో ప్రస్తుతం 160 ఇళ్ళు మాత్రమే నిర్మించి మిగతా ఇళ్ళు నిర్మాణ దశలోనే ఉన్న క్రమంలో ఈ ఇళ్ళకు ఎంకిక చేశారని మండిపడ్డారు. తక్షణమే జిల్లా కలెక్టర్‌త ఆటు రాష్ట్రస్థాయి అధికారులు విచారణ జరిపించి దోషులైన సర్వే అధికారులను వీరికి తోడ్పడిన బిఆర్ఎస్ నాయకులపై చర్యలు తీసుకోవాలని బత్తుల శంకర్‌బాబు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో శంకర్‌బాబుతో పాటు సన్నార్‌బోర్డుసభ్యురాలు లక్కిరెడ్డి తిరుమల, జిల్లా కోశాధికారి కౌన్సిలర్ దొడ్డి శ్రీనివాస్, మ్యాదరబోయిన వేణు యాదవ్, కోమటి స్వర్ణలతసత్యనారాయణ, జిల్లా అధికార ప్రతినిధి గుత్తికొండ విద్యాసాగర్, ఎస్టీమోర్చాఅధ్యక్షులు నునావత్ మోహన్‌నాయక్, ఎస్సీ మోర్చాఉపాధ్యక్షులు బోనగిరి రవి, జిల్లా ప్రదానకార్యదర్శి తోట స్వరూప, ఓబిసిమోర్చా ప్రధానకార్యదర్శి కందుకూరి సతీష్, ఉపాధ్యక్షులు భోగా మహేష్కర్, పోలోజు రవీందర్ తదితరులు పాల్గొన్నారు.



మున్సిపల్ కార్యాలయం ఎదుట బిజెపి నిరసన ధర్నా కార్యక్రమం దృశ్యం

**కలెక్టర్ కార్యాలయంలో కిషాన్‌మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు ఫిర్యాదు**

హుస్నాబాద్‌పట్టణంలో డబుల్‌బెడ్‌రూంఇళ్ళ జాబితా తయారీ ఎంపికలో అవకతవకలపై భారతీయకిషాన్‌సంఘ్ జిల్లా ఉపాధ్యక్షులు కవ్వ వేణుగోపాల్‌రెడ్డి, సిద్దిపేట జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఫిర్యాదు చేశారు. ఈ ఇళ్ళ ఎంపిక విషయంపై జిల్లా అధికారులు తక్షణమే విచారణ జరిపించాలని వారు డిమాండ్ చేశారు.



కలెక్టరేట్ ఎదుట ఆందోళన చేస్తున్న సీపీఐ శ్రేణులు

## గవర్నర్ వ్యవస్థను రద్దును చేసేంత వరకు ఉద్యమిస్తాం

### సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యులు వెంకటరెడ్డి

**సిద్ధిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :**
రాజ్యాంగ స్ఫూర్తికి వ్యతిరేకంగా వ్యవహరిస్తూ..ప్రజాస్వామ్య వ్యవస్థను విధ్వంసం చేస్తూ..రాజ్యాంగేతర శక్తిగా మారిన గవర్నర్ వ్యవస్థను రద్దు చేసేంత వరకు ఉద్యమిస్తామని సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకటరెడ్డి అన్నారు. సీపీఐ జిల్లా శాఖ అధ్వర్యంలో గురువారం గవర్నర్ వ్యవస్థను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ కలెక్టరేట్ ఎదుట అందోళన చేపట్టారు. దీంతో కలెక్టరేట్ అందోళన కాస్త ఉద్రిక్తంగా మారింది. సీపీఐ నాయకులు గేట్లు ఎక్కి లోపలికి చొచ్చుకెళ్లే ప్రయత్నం చేయగా పోలీసులకు, నాయకులకు మధ్య తోపులాట జరిగింది. ఈ సందర్భంగా జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకటరెడ్డి మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అధికార దుర్వినియోగానికి పాల్పడుతుందన్నారు. బిజెపియేతర రాష్ట్రాల్లో గవర్నర్‌లు కేంద్ర ప్రభుత్వానికి తొత్తులుగా వ్యవహరిస్తూ, సీఎంలు పంపిన జీవోలను పెండింగ్‌లో పెట్టి కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నారని వాపోయారు. గవర్నర్‌లు రాజ్యాంగ బద్దంగా పని చేయాలని రాష్ట్రాల అభివృద్ధిలో సిఎంలతో కలిసి పని చేయాల్సి ఉండగా అలా వ్యవహారించడం లేదన్నారు. గవర్నర్ వ్యవస్థను కేంద్రం ఏజెంట్‌గా మార్చుకుని ఈడీ, ఐటీ, సీబీఐని తమ గుప్పిట్లో పెట్టుకోని బిజెపి ఏతర నాయకులను టార్గెట్ చేస్తూ ప్రజాస్వామ్య వ్యవస్థకు అటంకంగా మారిందన్నారు. గవర్నర్‌లు ప్రజల అభీష్టం మేరకు పని చేయాలని కానీ అందుకు విరుద్దంగా పని చేస్తున్నారని మండిపడ్డారు. రాజ్యాంగ విలువలను కాలరాస్తూ..ప్రజాస్వామ్య వ్యవస్థను ఖూనీ చేస్తున్నారని తెలిపారు. రాజ్యాంగేతర శక్తిగా మారిన గవర్నర్ వ్యవస్థను రద్దు చేసేంత వరకు సీపీఐ ఉద్యమిస్తుందన్నారు. కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి మంద పవన్, కార్యవర్గ సభ్యులు గడిపే మల్లేష్, వేల్పుల బాలమల్లు, కిష్టపురం లక్ష్మణ్, కనుకుంట్ల శంకర్, యెడల వనేష్, అందే అశోక్, జిల్లా కౌన్సిల్ సభ్యులు కొమ్ముల భాస్కర్, జేరిపోతుల జనార్ధన్, పార్టీ శ్రేణులు బెక్కంటి సంపత్, వేల్పుల శ్రీనివాస్, సంగెం మధు, రామగళ్ల నరేష్, మిట్టపల్లి సుధాకర్, మాడిశెట్టి శ్రీధర్, కర్నాల చ ంద్రం, మల్లేశం, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్థిక స్వావలంబనకు మహిళలు కృషి చేయాలి

### అమీన్‌పూర్ మున్సిపల్ కమిషనర్ సుజాత

**అమీన్‌పూర్, డిసెంబర్ 29, ప్రభాతవార్త:**
మహిళలు ఆర్థికంగా సుస్థిరత సాధించేందుకు కృషి చేయాలని అమీన్‌పూర్ మున్సిపల్ కమీషనర్ సుజాత పిలుపునిచ్చారు. మహిళలు ఆర్థికంగా స్వయం సమృద్ధిని సాధించుకునేందుకు ప్రభుత్వం ఎన్నో పథకాలు చేపట్టిందని వాటిని సద్వినియోగించుకొని స్వయం ఉపాధి కల్పించుకోవాలని కోరారు. హిందుస్థాన్ కోకాకోలా సంస్థ సహకారంతో నిర్వహించే విస్తరాకుల తయారీలో మహిళలకు శిక్షణ కార్యక్రమాన్ని కమీషనర్ సుజాత ప్రారంభించారు. శ్రీ సాయి కాలనీలో షిర్డి సాయిబాబా దేవాలయ ప్రాంగణంలో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించాలంటే వాటికి ప్రత్యామ్నాయంగా లభించే పర్యావరణానికి హానికరం కాని వస్తువులను వినియోగించాలని, అటువంటి వస్తువుల ఉత్పత్తి ప్రస్తుతం ఎంతో లాభసాటిగా ఉంటుందని ఆమె చెప్పారు. అడవిలో దొరికే అడ్డాకులను విస్తరిగా తయారు చేసి విక్రయించడంలో కోకోకోలా సంస్థ శిక్షణ కార్యక్రమం నిర్వహించడం ఎంతో అభినందనీయమన్నారు. మహిళల స్వయం ఉపాధికి ఇటువంటి శిక్షణ కార్యక్రమాలు ఎంతగానో దోహదపడుతాయని ఆమె అన్నారు. అటవీ, పర్యావరణ శాఖ ఫారెస్ట్ ప్లస్ 2.0 రీజనల్ డైరెక్టర్ జి.శైలు మాట్లాడుతూ ప్రకృతి ప్రసాధించే వనరులను వినియోగించుకొని వాటిని జీవనశైలిలో వినియోగించేందుకు కృషి చేయాలని అందుకు ఇటువంటి శిక్షణా కార్యక్రమాలు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. మెదక్‌లో తమ సంస్థ ద్వారా విస్తరాకుల తయారీ నిర్వహిస్తున్నామని వీటికి ఎంతో డిమాండ్ ఉందని ఆ డిమాండ్‌కు అనుగుణంగా తాము ఉత్పత్తి చేయలేకపోతున్నామని తెలిపారు. అమీన్‌పూర్‌లో కూడా ఒక విస్తరాకుల ఉత్పత్తి చేపట్టేందుకు మహిళలు ముందుకు రావాలని అందుకు అవసరమైన సహాయాన్ని తాము చేస్తామన్నారు. సుమారు అరవై మంది మహిళలు పాల్గొన్న ఈ శిక్షణ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ బాలామణి, సాయి ఆలయ కమిటి చైర్మన్ బాలరాజు, మున్సిపల్ రెవెన్యూ అధికారి వెంకట రామయ్య, హిందూస్థాన్ కోకాకోలా సంస్థ ప్రతినిధి కెఎస్ఎస్ బాపూజీ శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించే ట్రైనర్ రాజు తదితరులు ప్రసంగించారు. ఆరు రోజుల పాటు నిర్వహించే ఈ కార్యక్రమంలో మహిళలకు అడ్డకులతో విస్తరుల తయారీ, మార్కెటింగ్ వంటి విషయాల్లో శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు.



విస్తరాకుల తయారీ శిక్షణా కార్యక్రమంలో ప్రసంగిస్తున్న కమిషనర్

# తూ తూ మంత్రంగా సర్వసభ్య సమావేశాలు

### - ప్రజా సమస్యలపై చర్చ లేదు
### - ఏజెండా అంశాలే ఆమోదమే లక్ష్యంగా సమావేశాలు

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :**
సిద్దిపేట పట్టణ మున్సిపల్ పరిధిలోని అయా వార్డులో ప్ర జలు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించి వాటి ప రిష్కారానికి తీసుకోవాల్సి న చర్యలపై చర్చించాల్సి న మున్సిపల్ పాలక వర్గం ప్రజా సమస్యలపై చర్చపెట్ట కుండానే ప్రతి నెల తూతూ మంత్రంగా సర్వసభ్య సమావేశాలు నిర్వహిస్తూ చేతులు దులుపుకుంటున్నర న్న అరోపణలు సర్వత్రావినిపిస్తున్నాయి. పట్టణంలోని వివిధ వా ర్డుల్లో ప్రజలు పలు సమస్యలతో ఇబ్బందులు పడుతున్న అవి ఏమి పట్టన్నట్లు కేవలం ఏజెండాలో పొందుపర్చిన అంశాలను ఏకగ్రీవంగా అమోదింప చేసుకోవడానికే ప్రతి నెల మున్సిపల్ పాలక వర్గం సమావేశాలు నిర్వహిస్తున్నారని అరోపణలు వినబడుతున్నాయి. పాలక వర్గ సమావేశంలో ఎవరైనా కౌన్సిలర్లు తమ వార్డులోని సమ స్యలను సభ దృష్టికి తేస్తే చేస్తాం లే చూస్తాంలే అంటు న్నారే తప్ప సమస్యల పరిష్కారానికి చొవర చూపడం లేదన్న విమర్శలు సర్వత్రావినిపిస్తున్నాయి. మొత్తం మీద మున్సిపల్ పాలక వర్గ సర్వసభ్య సమావేశం ప్రతి నెల ప్రజా సమస్యలపై చర్చ లేకుండానే కేవలం ఏజెం డా అంశాలను అమోదింప చేసుకోవడానికి పరిమి తమైందన్న అరోపణలు వినిపిస్తున్నాయి.

**కరోనా వ్యాధి పట్ల అందరూ జాగ్రత్తలు తీసుకోవాలి**

కరోన ప్రభావం తిరిగి మళ్లి విజృభిస్తుందన్న సమాచారం మేరకు పట్టణ ప్రజలు తగు జాగ్రత్తలు తీసుకోవాలని పట్టణ మున్సిపల్ చైర్మన్ కడవెర్గు మంజులరాజనర్సు అన్నారు. సిద్దిపేట పట్టణ మున్సిపల్ సర్వసభ్య సమావేశం గురువారం మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా అమె మాట్లాడుతూ పట్టణ పరిసరా ప్రాంతాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచాలని శానిటరీ అధికారులను అదేశించారు. శానిటేషన్‌కు సంబంధించిన పనులు సంబంధిత అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేయాలన్నారు. ప్రజలు ముందు జాగ్రత్త చర్యగా మాస్కుల్, శానిటైజర్ విధిగా వినియోగించాలన్నారు. పలువురు కౌన్సిలర్లు మాట్లాడుతూ తమ తమ వార్డులో కుక్కల బెడద తీవ్రంగా ఉందని కుక్క కాటు వలన ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఈ సందర్భంగా స్పందించిన చైర్మన్ మాట్లాడుతూ కుక్కల బెడద లేకుండా చర్యలు చేపడుతామన్నారు. పట్టణంలోని వివిధ వార్డులో వీధి దీపాలు వెలుగకపోవడంతో రాత్రి పూట ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని దీనికి తోడు పలు చొట్ల స్తంబాలు వంగిపోయి ఉన్నాయని వెంటనే చర్యలు తీసుకోవాలని సభ దృష్టికి తెచ్చారు. పట్టణంలో పలు చోట్ల అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు అసంపూర్తిగా మిగిలిపోయాయని వెంటనే పూర్తి చేయాలని సభ్యులు కోరారు. సమావేశంలో మున్సిపల్ వైస్ చైర్మన్ జంగిటి కనకరాజు, కమిషనర్ రవీందర్‌రెడ్డి, కౌన్సిలర్లు ధర్మవరం బ్రహ్మం, కలకుంట్ల మల్లికార్జున్, నాయకం లక్ష్మణ్, సద్ది నాగరాజురెడ్డి, గ్యాదరి రవీందర్, గుండ్ల యోగి, మహిళా కౌన్సిలర్లు, మున్సిపల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



మున్సిపల్ సర్వసభ్య సమావేశంలో పాల్గొన్న పాలక వర్గం సభ్యులు



భోజనాల గది నిర్మాణానికి భూమి పూజ చేస్తున్న సర్పంచ్ మహదేవ్

## కార్పొరేట్‌కు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలు: సర్పంచ్

**కొండపాక, డిసెంబర్ 29, ప్రభాతవార్త :** కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలను సీఎం కేసీఆర్ తీర్చిదిద్దుతున్నడని జిల్లా సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు, దుద్దెడ సర్పంచ్ అరెపల్లి మహదేవ్ అన్నారు. గురువారం దుద్దెడలో ప్రభుత్వ పాఠశాల బోజనాల గది నిర్మాణానికి ఆయన భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ గది నిర్మాణానికి రూ॥ 15 లక్షలను ప్రభుత్వం మంజూరు చేసిందన్నారు. సీఎం కేసీఆర్ ప్రభుత్వ పాఠశాలల్లో ఇంగ్లీష్ మిడియంను ప్రవేశపెట్టి పేద విద్యార్థులకు ఎమేలు చేసారని తెలిపారు. నిధుల మంజూరుకు సహకరించిన మంత్రి హరీష్‌రావుకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఎంపిడిఒ రాంరెడ్డి, ఎఈ రాజు, ఎంపిటీసీ గురజాడ బాలాజీ, ఉప సర్పంచ్ గుండెల్లి అంజనేయులు, ఎంఎసి చైర్మన్ జగపతి ఎల్లం, వార్డుసభ్యులు చంద్రకళ, ప్రమీల, యాదగిరి, స్వామి, నాయకులు పిల్లి నాగరాజు, జికురి యాదగిరి, పొతుగంటి నాగరాజు, నరేందర్, పర్శరాములు, పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

### మహిళలు ఆర్థికంగా ఎదగడానికి కుటీర పరిశ్రమలు అవసరం
### ఎంపిపి ర్యాగల్ల సుగుణ



కుట్టు సామాగ్రిని పంపిణీ చేస్తున్న ఎంపిపి సుగుణ

**కొండపాక, డిసెంబర్ 29, ప్రభాతవార్త :** మహిళలు ఆర్థికంగా ఎదగడానికి కుటిర పరిశ్రమాలు ఎంతో ఉపయోగపడతాయని మహిళల అభివృదికి సీఎం కేసీఆర్ కృషి చేస్తున్నారని ఎంపిపి ర్యాగల్ల సుగుణ దుర్గయ్య అన్నారు. గురువారం అంకిరెడ్డిపల్లిలో ఎస్సీ కార్పొరేషన్ సావిత్రి బాయ్‌పులే ఉమెన్స్ డెవలప్‌మెంట్ అర్గనైజేషన్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత కుట్టు శిక్షణ కేంద్రంలో శిక్షణ పొందిన మహిళలకు కత్తెర్లు, కుట్టు సామాగ్రిని సర్పంచ్ బడేకోల్ లావణ్య నర్సింలు సహకారంతో కొనుగోలు చేయగా వాటిని సర ్పంచ్‌తో కలిసి అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జనవరి 3న శిక్షణ పొందిన వారం దరికి ఉచితంగా కార్పొరేషన్ సహాయంతో కుట్టు మిషన్‌లు అందించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమం మహిళలు ఆర్థికంగా అభివృద్ది చెందడానికి ఎంతో ఉపయోగపడుతుందని తెలపారు. ఇలాంటి కార్య క్రమాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమం లో ప్రాజెక్ట్ సంచాలకులు నాగరాజు, కార్యదర్శి స్వామినాథ్‌రెడ్డి, పిఏసిఎస్ డైరెక్టర్ నల్మాస్ వెంకటేశం, సిఎ తలపాక కిష్టయ్య, చందు, ఎఫ్ఎ కాంతయ్య, అనందం తదితరులు పాల్గొన్నారు.

## పామాయిల్ సాగుతో అధిక లాభాలు

### ఎఫ్‌డిసి చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి



పామాయిల్ మొక్కలను నాటుతున్న దృశ్యం

**కొండపాక, డిసెంబర్ 29, ప్రభాతవార్త :** తక్కువ సమయంలో తక్కువ పెట్టుబడితో పామాయిల్ సాగు చేపట్టి ఎక్కువ లాభలను పొందవచ్చని ఎఫ్‌డిసి చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి అన్నారు. గురు వారం తిమ్మారెడ్డిపల్లిలో కూరెళ్ళ గోవర్ధన్‌రెడ్డి వ్యవసాయ క్షేత్రాన్ని సందర్శించి పామాయిల్ మొక్కలను నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పామాయిల్ సాగుతో తక్కువ సమయంలో ఎక్కువ దిగుబడిని, ఎక్కుల లాభాలను పొందవచ్చునని సూచించారు. రైతులు పామ్ తోటలను ప్రొత్సహించాలని కోరారు. కార్యక్రమంలో సర్పంచులు మల్లమారి రవీందర్, పొడిశెట్టి శ్రీనివాస్ బిఆర్ఎస్ మండల పార్టీ అధ్య క్షుడు నూనె కుమార్, రైతు బంధు కో అర్డినేటర్ ర్యాగల్ల దుర్గయ్య, అత్మకమిటీ డైరెక్టర్ సున్నం భాస్కర్, వార్డు సభ్యులు కనకసేన, నాగరాజు, నాయకులు బాల బ్రహ్మం, అహ్మద్, మాజీ ఉప సర్పంచ్ వంగ శ్రీనివాస్, కనకయ్య, రాజయ్య, నర్సింలు, బాలయ్య, ఎఈఒ పాల్గొన్నారు.

## వ్యాపారులకు నోటీసులు జారీ



నోటీసులు జారీ చేస్తున్న దృశ్యం

**బెజ్జంకి, డిసెంబర్ 29, ప్రభాతవార్త :** మండల కేంద్రంలో రోడ్డును ఆక్రమించుకొని వ్యాపారంసాగిస్తున్న యజమానులకు గురువారం గ్రామ పంచాయతీ సిబ్బంది నోటీసులు జారీ చేశారు. రోడ్డు వెడల్పు కోసం ప్రతి ఒక్కరూ సహకరించాలని సర్పంచ్ ద్యావనపల్లి మంజుల సూచించారు. కార్యక్రమంలో కారోబార్ బోనగిరి లక్ష్మన్, సంపత్ పాల్గొన్నారు.

## ప్రమాదంలో గాయపడిన యువకుడికి ఆర్థిక సాయం

**గుమ్మడిదల, డిసెంబర్ 29, ప్రభాతవార్త:** గుమ్మడిదల మండంలోని దోమడుగు గ్రామంలో కుమ్మరి రాములు కొడుకు కిరణ్ ప్రమాదవశాత్తు రోడ్డు ప్రమాదం జరిగిన హాస్పిటల్‌లో కోమలో ఉన్నా విషయాన్నీ దోమడుగు ఎన్ఎంఆర్ యువసేన నాయకులు రాష్ట్ర నాయకుడు, చిట్కుల్ సర్పంచ్ నీలం ముదిరాజ్ దృష్టికి తీసుకువెళదాంతో ఎన్ఎంఆర్ యువసేన నాయకులు రాష్ట్ర నాయకుడు, చిట్కుల్ సర్పంచ్ నీలం ముదిరాజ్ దృష్టికి తీసుకువెళ్ళడంతో, ఆయన చలించి పోయి ఆపదలో ఉన్న ప్రతి యువతకు నా సాయం అందిస్తానని కిరణ్ కు యాభై వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని ఆయన అనుచరులు యువ సేన నాయకులు చేతులమీదుగా అందించడం జరిగింది. సందర్భంగా వారు మాట్లాడుతూ నియోజకవర్గంగానే కాకుండా ఇతర ప్రాంతల నుంచి కూడా అన్నా ఆపద ఉంది అని అంటూ ఎవరు వచ్చినా కాదనకుండా తనకు తోచిన సహాయం చేస్తూ ఆదుకుంటూ నిరుపేదల గుండెల్లో కట్టుకుంటున్నారని వారన్నారు. ఆపత్కాలంలో ఆదుకున్న వాడే నిజమైన నాయకుడు అని స్పష్టంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గుమ్మడిదల ఎన్ఎంఆర్ యువసేనా నాయకుడు చింత వీరేష్ ముదిరాజ్, దోమడుగు, అధ్యక్షులు పాలటి శంరయ్య, యువత అధ్యక్షులు చింతల వెంకటేష్, మత్స్యశాఖ ప్రధాన కార్యదర్శి చింతల వెంకటేష్, మత్స్యశాఖ ప్రధాన కార్యదర్శి చింతల రామకృష్ణ, చింతల సత్యనారాయణ, వార్డు మంగళి కిషోర్, మెంగని సాయి, అభిషేటి శ్రీను, చింతల మల్లేష్ కిరణ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# చరిత్ర ఘనం సదుపాయాలు శూన్యం

- పాంబండ ఆలయంలో సదుపాయాల లేమి
- అసంపూర్ణంగా ఆఫీస్ భవనం
- రెండేళ్లుగా పూర్తికాని మరుగుదొడ్లు..



పూర్తికాని మరుగుదొడ్లు



అసంపూర్తిగా ఆలయ ఆఫీస్ భవనం

**కుల్కచర్ల డిసెంబర్ 29,ప్రభాతవార :**

పాంబండ ఆలయం వికారాబాద్ జిల్లాలోనే పేరెన్నికగన్న రామలింగేశ్వర ఆలయం.ప్రతినిత్యం భక్తులతో అలరారే దైవ సంస్థానం.పాండవులు వనవాసంలో ఉండగా ఈ ప్రదేశంలో విడిది చేసి దైవారాధనకై శివలింగాన్ని ప్రతిష్టించి పూజలు నిర్వహించారని అందుకే ఆలయానికి శ్రీ రామలింగేశ్వర దేవాలయంగా ప్రసిద్ధి గాంచింది.ఏకశిలగా ఉన్న పర్వతంపై ఇప్పటికీ సైన్సులకు అందని విధంగా గుండాన్ని కొలుస్తారుభూమి చాయలు కూడా కనిపించని కొండపై జీవనదిలా ఉండే గుండం ఉండటంరామలింగేశ్వర ఆలయ మహిమగా భక్తుల విశ్వాసం.మహిమాన్వితృం ఘన చరిత్ర కలిగిన దేవాలయానికి కనీస సదుపాయాలు కల్పించడం పాలకవర్గం విస్మరించింది.పాలకులు మారుతున్నారు పాలకవర్గం మారుతుంది కాని కాని ఆలయ అభివృద్ధి మాత్రం ఎక్కడవేసిన గొంగడి అక్కడే ఉంది.ఎక్కడా లేని విధంగా ఆలయంలో 2సార్లు ఘనమైన ఉత్సవాలు నిర్వహిస్తారు.ఆ సమయంలో వివిద జిల్లాలు,రాష్ట్రాలకు చెందిన భక్తులు వేల సంఖ్యలో హజరై పూజాది కార్యక్రమాలు నిర్వహిస్తారు.

### 50 సంవత్సరాలుగా ప్రభుత్వ ఆధీనంలో ఉండి మరుగుదొడ్లు లేని ఆలయంగా గుర్తింపు

పాంబండ రామలింగేశ్వర ఆలయ విశిష్టత,మహిమ,భక్తుల తాకిడి గుర్తించి ప్రభుత్వం దేవాదాయ ధర్మాదాయ శాఖలో విలీనం చేసుకుంది.అప్పటినుండి ఇప్పటివరకు భక్తుల కనీస అవసరాలైన మరుగుదొడ్లు లేకపోవడం విచారకరం.ప్రతి సంవత్సరం రెండు సార్లు జరిగే శ్రావణమాసం చిన్న జాతర, ఉగాది 15 రోజులపాటు నిర్వహించే పెద్ద.జాతర ఉత్సవాలకు కుల్కచర్ల మండల నలుమూలల నుండే కాకుండా ప్రక్క జిల్లాలు.రాష్ట్రాల నుండి వేలాది మంది భక్తులు స్వామి దర్శనార్థ వస్తారు.వారు మరుగుదొడ్లకై కొండ దిగి పోవాల్సిన అవసరం ఉంటుంది.దీంతో మహిళలు,చిన్నారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.విషయం గుర్తించిన పాలకవర్గం ఆలయ సమీపంలో మరుగుదొడ్లు కట్టడానికి పూనుకుని 2 సంవత్సరాల క్రితం స్లాబు లెవల్ వరకు నిర్మించి నిధుల లేమి అని చేతులు దులుపుకున్నారు.దుర్వాసనతో భక్తులు ఇబ్బందులు ఎదుర్కుంటూ ఉంటే శాఖాదికారులకు కనువిప్పు కలగడం లేదు.మాత్రం షరా మామూలే.

### అసంపూర్తిగా ఆలయ ఆఫీస్ భవనం

2 సంవత్సరాల క్రితం ఆఫీస్ భవనం కోసం 2లక్షల రూపాయలు వెచ్చించి ఆలయ గర్బగుడి ప్రక్కనే పిల్లర్స్ తీసి ప్రారంభించారు.నిధులు మంజూరు కావడం లేదని పని ఆపేశారు.ఎమ్మెల్యే కొప్పుల మహేష్‌రెడ్డి,డిసిసిబి చైర్మన్ బుయ్యని మనోహర్‌రెడ్డిల సహకారంతో కళ్యాణ మండపం,మరికొన్ని అభివృద్ధి పనులు ప్రారంభమై కొనసాగుతున్నాయి.నిత్యం వందలాదిగా తరలివచ్చే భక్తుల నిత్యవసారాలు తీర్చడంలో మాత్రం ప్రభుత్వంతో పాటు,పాలకవర్గం నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరించడం భక్తులకు ఆగ్రహానికి గురి చేస్తోంది.

### పరిసరాల్లోనే చెత్తాచెదారం

తిరుపతి సన్నిదాన పూజారులు కూడా ఏకశిల పర్వతంగా పిలువబడే పాంబండ రామలింగేశ్వర ఆలయం చెత్తా చెదారంతో నిండి ఆలయ దర్శనానికి వచ్చే భక్తులకు తీవ్ర అసౌకర్యానికి గురి చేస్తోంది.మానవుల కల్పవృక్షంగా కోరికలు తీర్చే కొంగుబంగారంగా విరాజిల్లుతున్న పాంబండ ఆలయ పరిసరాలు కళా విహీనంగా మారాయి.ప్రదానాలయం,అమ్మవారి ఆలయపరిసరాలు భకులు వదిలేసిన వ్యర్థాలు ఆలయం చుట్టూనే ఉంటున్నాయి.నిత్యం ఎంతోమంది ప్రజలు,అదికారులు,నాయకులు ఆలయ దర్శనానికి వస్తారు.పాలకవర్గం ఈ విషయమై దృష్టి సారించాల్సిన అవసరం ఉంది.

### ఆలయ ఆదాయాన్ని వాడుకునే వీలు లేదు
### : ఆలయ పూజారి పాండుశర్మ

ఆలయ పరిసరాల్లో మరుగుదొడ్లు లేకపోవడం భక్తులకు అసౌకర్యం కలుగుతున్న మాట వాస్తవమే.చాలా మంది భక్తులు ఈ విషయమై పలుమార్లు మమ్మల్ని అడగడం జరిగింది.ఇంతకు ముందే నిర్మాణంలో ఉన్న మరుగుదొడ్లు పూర్తి చేయడానికి ఆలయానికి వచ్చే నిధులు వాడుకోవడానికి వీలులేదు. ప్రభుత్వ సహకారంతోనే పనులు పూర్తికావాల్సిన అవసరం ఉంది.

### 15 రోజుల్లో పనులు ప్రారంభిస్తాం
### : ఆలయ చైర్మన్ రాములు,బండవెల్కిచర్ల

ఆలయ పరిసరాల్లో కనీస అవసరాలైన మరుగుదొడ్ల విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నాం.ఎమ్మెల్యే మహేష్‌రెడ్డి,డిసిసిబి చైర్మన్ బుయ్యని మనోహర్‌రెడ్డి,ఎంపిపి సత్య హరిశ్చందర్‌కు సమస్యను వివరించాం.వారు సానుకూలంగా స్పందించి త్వరలోనే మరుగుదొడ్లు పూర్తి చేయడానికి సహకారం అందిస్తామని తెలిపారు.15 రోజుల్లోగా పనులు ప్రారంబించి భక్తులు వాడుకునేలా చర్యలు తీసుకుంటాం.ఆలయ అభివృద్ధికి నిత్యం కృషి చేస్తూనే ఉంటాం.



ఆలయ పరిసరాల్లోనే చెత్తా చెదారం.

# యాలాల మండలంలో అట్టహాసంగా ప్రారంభమైన క్రీడలు

**-పాల్గొన్న 17 వందల మంది విద్యార్థినీ విద్యార్థులు**
**-విద్యార్థులు విద్యతో పాటు క్రీడల్లో రాణించాలి**
**-ఎమ్మెల్యే పైలెట్ రహిత్‌రెడ్డి**



క్రీడా సమ్మేళనాన్ని ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే పైలెట్,ఎంపిపిలు

**యాలాల డిసెంబరు 29,ప్రభాతవార్త :**

యాలాల మండల కేంద్రంలో మండల స్థాయి క్రీడా సమ్మేళన కార్యక్రమం అట్టహాసంగా ప్రారంభమైంది.యాలాల ఎంపిపి తాళ్లపల్లి బాలేశ్వర్ గుప్తా ఆద్వర్యంలో ఈ క్రీడా మహోత్సవ కార్యక్రమాలు నిర్వహించారు. గురు వారం నుంచి మూడు రోజుల పాటు జరిగేఈ ఆటల పోటీల్లో పాల్గొనేందుకు మండలంలోని 35 గ్రామాల పాఠశాలల నుంచి విద్యార్థినీ,విద్యార్థులు అత్యంత ఉత్సాహంతో భారిగా తరలి వచ్చారు.మండలంలోని చెన్నారం,అగ్గనూర్ పాఠశాలల విద్యార్థులు మినహా మిగితా అన్ని పాఠశాలల నుంచి సుమారు 17 వందల మంది విద్యార్థిని,విద్యార్థులు పాల్గొన్నారు.మండల స్థాయి క్రీడల నిర్వహణను ఎంపిపి అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకున్నారు.క్రీడల్లో పాల్గొనే విద్యార్థులకు అన్ని వసతులును కల్పించారు.క్రీడల నిర్వాహణకు 19 కమిటీలను ఏర్పాటు చేసి మైదానంలో టెంట్లు,మంచినీటితో పాటు అందరికీ భోజన సౌకర్యం కల్పించారు.పాల్గొనే విద్యార్థులతో పాటుక్రీడలను తిలకించేందుకు వచ్చిన వారందరికీ ఎలాంటి అసౌకర్యం కలగకుండా తగు చర్యలు తీసుకోవడం జరిగింది.ఆటల పోటీల్లో పాల్గొనే పిల్లలు,టీచర్లు,ప్రేక్షకులతో యాలాల మండల కేంద్రం సందడిగా మారింది.గురువారం కబడ్డి,వాలీబాల్,ఖోఖో పోటీలను నిర్వహించారు.అప్పట్లో ఎంపిపిలుగా ఉన్న కరణం పురుషోత్తంరావు,సాయిలుగౌడులు మండల స్థాయి క్రీడలు నిర్వహించగా తాజాగా ప్రస్తుత ఎంపిపి బాలేశ్వర్ గుప్తా ఆద్వర్యంలో పోటీలను ఆనవాయితీగా కంటీన్యూ చేయడం జరిగింది.ఈ ప్రారంభ కార్యక్రమానికి ముఖ్య అథితులుగా తాండూరు శాసన సభ్యులు పైలెట్ రోహిత్ రెడ్డి హాజరయ్యారు.ముందుగా ఎమ్మెల్యే జాతీయ జెండాతో పాటు క్రీడల జెండాను ఆవిష్కరించి జ్యోతి ప్రజ్వలన కార్యక్రమం నిర్వహించారు.అనంతరం క్రీడల పోటీలను ప్రారంభించారు.ఈ సందర్భంగ ఎమ్మెల్యే పైలెట్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ మారుమూల గ్రామీణ ప్రాంతంలో మండల స్థాయి క్రీడల పోటీలను నిర్వహించడం హర్షనీయమన్నారు.విద్యార్థులు విద్యతో పాటు క్రీడల్లో రాణించాలను ఆయన సూచించారు.క్రీడల పోటీలతో విద్యార్థుల్లో దాగి ఉన్న క్రీడా ప్రతిభను వెలికి తీయడం సాధ్యంమవుతోందన్నారు.ఈ ఆటల పోటీల నిర్వాహణతో మారుమూల గ్రామాల పాఠశాలల విద్యార్థుల్లో క్రీడా ప్రతిభను గుర్తించవచ్చన్నారు. తద్వారా వారిని ప్రోత్సహిస్తే జిల్లా,రాష్ట్ర,జాతీయ,అంతర్జాతీయ స్థాయిలో రాణించేందుకు ఆస్కారం ఉంటుందన్నారు.పిల్లలకు క్రీడల పట్ల ఆసక్తి కనబరచడంలో తల్లిదండ్రులు,ఉపాద్యాయులు చొరవ చూపాలని ఎమ్మెల్యే కోరారు. గత ఏడు సంవత్సరాల క్రితం మండల స్థాయి క్రీడలను నిర్వహించగా ఇప్పుడు బాలేశ్వర్ గుప్తా క్రీడా సమ్మేళనం నిర్వహించడం సంతోషకరమన్నారు.క్రీడా సమ్మేళనం విజయవంతం చేసేందుకు అధికార యంత్రాంగంతో పాటు పార్టీ నాయకులు,కార్యకర్తలు ముందుండాలని ఆయన పిలుపునిచ్చారు.ఇలాంటి కార్యక్రమాలకు స్వచ్ఛందగా ముందుకు వచ్చి సహాయ సహాకారాలు అందివ్వాలని ఆయన కోరారు.ఎంపిపి బాలేశ్వర్ గుప్తా మాట్లాడుతూ ఎమ్మెల్యే పైలెట్ సహాయ సహాకారాలతో మండలం అన్ని రంగాల్లో ముందుకు దూసుకుపోతోందని తెలిపారు.అభివృద్ధి అనేది నిరంతర ప్రక్రియగా ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు.మారుమూల గ్రామీణ పాఠశాలల విదార్థులకు క్రీడల పట్ల ఆసక్తి పెంపొందించాలనే సంకల్పంతో మండల స్థాయి క్రీడా సమ్మేళనం నిర్వహించేందుకు పూనుకున్నామన్నారు.దీంతో మూల గ్రామీణ ప్రాంతాల విద్యార్థినీ విద్యార్థుల్లో దాగి ఉన్న క్రీడా నైపుణ్యాన్ని వెలికి తీసే ఆస్కారం ఉందన్నారు.ఈ ప్రయత్నంతో కొంతమంది విద్యార్థినీ విద్యార్థులకైనా మేలు జరుగుతోందని ఆయన ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారిణి రేణుకదేవి,జిల్లా గ్రంధాల చైర్మన్ రాజుగౌడు,మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ వర్యా విఠల్ నాయక్,వైస్ ఎంపిపి రమేష్,ఎంఇఒ సుధాకంరెడ్డి,మండల పార్టీ అధ్యక్షులు రవీందర్‌రెడ్డి,కో అప్షన్ సభ్యుల సంఘం జిల్లా అధ్యక్షులు అక్బర్‌బాబా,టిఆర్ఎస్ యూత్ మండల అధ్యక్షులు ప్రవీణ్‌కుమార్,బస్వరాజ్‌ఆకుల,నాయకులు మెట్లి ఆశన్న,మాజీ సర్పంచు రవీందర్, ఎంపిటిసి పగిడియాల ప్రభాకర్,శేఖర్‌రెడ్డి, లాలూముదిరాజ్, రాంచెందర్‌రెడ్డి, మధుసూధన్‌రెడ్డి,నర్సిములు,క్రిష్ణ,వివిధ గ్రామాల పాఠశాలల హెచ్ఎంలు, పిఇటిలు,నాయకలు,కార్యకర్తలు,ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## ఈడబ్ల్యుఎస్ రిజర్వేషన్లు అమలు చేయాలి : శ్రీనివాస్‌రెడ్డి

**యాచారం, డిసెంబర్ 29 ప్రభాతవార్త**

రాష్ట్ర ప్రభుత్వం ఈడబ్ల్యుఎస్ రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ రాష్ట్ర జెఎసి పిలుపు మేరకు గురువారం జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా రెడ్డి జాగృతి సం ఘం అధ్యక్షుడు లీకి శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత ్వం తీసుకువచ్చిన ఈడబ్ల్యుఎస్ రిజర్వేషన్లను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయాలన్నారు. ఓసి కులాల్లో ఉన్న పేదలను ఆదుకునేందుకు తీసుకువచ్చిన రిజర్వేషన్‌ను అమ లు చేయక పోవడంతో అగ్రకులాల్లోని పేదలు తీవ్రంగా ఇబ్బందులు పడుతు న్నారన్నారు. వారిని ఆదుకునేందుకు తీసుకువచ్చిన రిజర్వేషన్లను అమలు చేయాలని కోరారు. కార్యక్రమంలో మహిళా అధ్యక్షురాలు వెలపాటి సంధ్యా రెడ్డి, అనురుద్రారెడ్డి, జెఎసి ఫౌండర్ మధుసూదన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### యాచారం బృహత్ పల్లె ప్రకృతి వనాన్ని పరిశీలించిన డిఆర్‌డిఎ పీడీ

**యాచారం, డిసెంబర్ 29 ప్రభాతవార్త :** యాచారం మండల కేంద్రంలోని బృహత్ పల్లె ప్రకృతి వనాన్ని డిఆర్‌డిఎ పీడి ప్రభాకర్ గురువారం సందర్శించి పరిశీలించారు. పల్లె ప్రకృతి వనం లో నాటిన మొక్కలను ఆరోగ్యవంతంగా పెంచేందుకు సిబ ్బంది జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన సూచించారు. ఆయన వెంట ఎంపీడీవో విజయలక్ష్మి, ఈసీ శివశంకర్ తదితరులు ఉన్నారు.

### బీఎస్పీ ఆధ్వర్యంలో
## ఎస్ఐ సత్యనారాయణకు సన్మానం

**కంగ్టి, డిసెంబర్ 29, ప్రభాతవార్త:** కంగ్టి స్థానిక పోలీస్ స్టేషన్‌కు నూతనంగా వచ్చిన ఎస్ఐ సత్యనారాయణ ను బహుజన సమాజ్ పార్టీ నియోజకవర్గ ఇంఛార్జ్ బోర్గి భీమన్న ఆధ్వర్యంలో గురువారం నాడు మండల బీఎస్పీ పార్టీ నాయకులతో కలిసి ఎస్ఐ ను శాలువకప్పి, మిఠాయిలు పంచుకున్నారు. ఈ సందర్భంగా బోర్గి భీమన్న మాట్లాడుతూ మారుమూల ప్రాంతమైన కంగ్టికి రావడం ఎస్ఐను మనస్ఫూర్తిగా అభినందిస్తూ, ఇక్కడి ప్రజలకు ఎల్లావేళాల్లో అందుబాటులో ఉండాలని ఆయన తెలిపారు. పోలీస్ చట్టాలపై ప్రజలకు అవగాహన లేకపోవడం, పోలీసులు ప్రజలకు చట్టాలపై అవగాహన కల్పిస్తూ, సరైన న్యాయం జరగాలని ఆయన కోరారు. ప్రజలకు పోలీసులు ఫ్రెండ్లీ పోలీసులుగా ఉంటూ పెట్రోలింగ్ వ్యవస్థను బలోపేతం చేయాలని, అదే విధంగా రాత్రి సమయంలోకూడా పెట్రోలింగ్ వ్యవస్థను బలోపేతం చేయాలని ఆయన పేర్కొన్నారు. బడుగు బలహీన వర్గాలకు బీఎస్పీ పార్టీ ఎప్పుడు కూడా ముందుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ నాయకులు దేవిదాస్, ప్రకాష్, గాజులపాడ్ సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# లింగ వ్యత్యాసాన్ని అరికట్టాలి : నేహా గుప్తా

**పటాన్‌చెరు, డిసెంబర్ 29, ప్రభాతవార్త:**

కార్యాలయాలలో లింగ వ్యత్యాసం పెద్ద సమస్యగా మారిందని, దాని అరికట్టితే తప్ప సృజనాత్మకతను పెంపొందించలేమని, ఆవిష్కరణలను ప్రోత్సహించలేమని, కంపెనీలను అభివృద్ధి పథంలో నడపలేమని ఏజీఎస్ హెల్త్ డెరెక్టర్ నేహా గుప్తా అన్నారు. హైదరాబాద్‌లోని గీతం బిజినెస్ స్కూల్, మానవవనరుల విభాగం ఆధ్వర్యంలో "ఓ మహిళా నేతకు ఎదురయ్యే సవాళ్లు, అవకాశాలు" అనే అంశంపై గురువారం ఆమె అతిథ్య ఉపన్యాసం చేశారు. నాయకత్వ స్థానాలలో మహిళలు అధిక సంఖ్యలో ఉండాలని సంవత్సరాల తరబడి మాట్లాడుతున్నా, ఫార్చ్యూన్ 500 కంపెనీల సీఈఓల జాబితాలో కేవలం ఆరు శాతం కంటే తక్కువగానే మహిళలున్నట్లు నాస్కామ్ గణాంకాలను ఉటంకిస్తూ ఆమె చెప్పారు. పరిశ్రమ వైవిధ్యమైన శ్రామిక శక్తిని గుర్తించినప్పటికీ కేవలం ఒకశాతం కంటే తక్కువగానే అంగవైకల్యం ఉన్న వారు పనిచేస్తున్నారని, ఒక నపుంసకుల సంఖ్య గురించి చెప్పనక్కల్లేదన్నారు. నపుంసకులకు ఇటు పని దొరకక, అటు కుటుంబాలు వెలికేస్తున్నాయంటూ ఆమె విచారం వెలిబుచ్చారు. ఈ పరిస్థితిని మార్చేందుకు సమాజంలో మరింత అవగాహనరావాలని, ఆయా సమస్యలపై తరచుగా చర్చించాలని, చైతన్య కార్యక్రమాలు చేపట్టాల్సిన అవశ్యకత ఉందని నేహా గుప్తా పేర్కొన్నారు. ప్రతి ఒక్కరికీ జీవితంలో సవాళ్లు ఎదురవుతాయని, ఒక్కసారి వాటిని అధిగమిస్తే అపార అవకాశాలు మనముందుంటాయని వర్ధమాన మేనేజర్లకు నేహా గుప్తా సూచించారు. కొత్త ఆలోచనలకు ప్రతిఘటన ఎప్పుడూ ఉంటుందని, దానిని అధిగమించి ముందుకు పోయే చొరవ మనలో ఉండాలని ఆమె స్పష్టీకరించారు. తొలుత, ఈ కార్యక్రమ నిర్వాహ కురాలు డాక్టర్ నాగ రేఖ అతిథిని సత్కరించారు. విద్యార్థి ప్రతినిధులు మానస స్వాగతోపన్యాసం చేయగా, కీర్తన వందన సమర్పణతో ఈ కార్య క్రమం ముగిసింది. ప్రశ్నల డిగేలా విద్యార్థులను ప్రోత్సహించి, సందర్భోచితంగా జవాబులిచ్చి నేహా గుప్తా ఆకట్టుకున్నారు.



మాట్లాడుతున్న ఏజీఎస్ హెల్త్ డెకెక్టర్ నేహా గుప్తా

## కలెక్టరేట్ ముట్టడించిన సిపిఐ



**తాండూరు టౌన్ డిసెంబర్29,ప్రభాతవార్త :**

కలెక్టరేట్ ముట్టడిలో భాగంలో సిపిఐ పిలుపుమేరకు వికారాబాద్ జిల్లా కలెక్టర్ కార్యాలయాన్ని సిపిఐ తెలంగాణ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్,జిల్లా కన్వీనర్ విజయలక్ష్మి పండిత్ ఆధ్వర్యంలో ముట్టడించారు.ఈ సందర్భంగా పలువురు సిపిఐ నాయకులు మాట్లాడుతూ....అర్హులైన ప్రతి పేద కుటుంబానికి డబుల్ బెడ్ రూం ఇండ్లు ఇవ్వాలని అన్నారు.దళితులందరికి దళిత బంధు ఇవ్వాలని అర్హులైన ప్రతి ఒక్కరికి 150 గజాల ఇంటి స్థలం ఇచ్చి ఇల్లు కట్టుకోవడానికి 10లక్షల రూపాయలు ,పెట్రోల్ ,డిజిల్ నిత్యావసర వస్తువుల సరకుల ధరలు తగ్గించాలని పేదవాడికి విద్య,వైద్య ఉచితంగా ఇవ్వాలని పేర్కొన్నారు. దరణి లో ఉన్న భూసమస్యలన్నింటిని వెంటనే పరిష్కరించాలని గవర్నర్ వ్యవస్థను రద్దు చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా సిపిఐ పార్టీ కార్య వర్గ సభ్యులు పీర్ మహమ్మద్,గోపాల్ రెడ్డి, వెంకటేష్, అనంతయ్య, రవీందర్,మండల కార్యదర్శిలు నర్సింలు, నారాయణ,యేసయ్య,బుగ్గప్ప,పార్టీ నా యకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## సిఆర్‌పి కాంట్రాక్ట్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

**కుల్కచర్ల డిసెంబర్ 29,ప్రభాతవార్త;**

సిఆర్‌పి కాంట్రాక్ట్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని ఎస్ఎస్ఎ తెలంగా ణ సిఆర్‌పి ఉద్యోగుల సంఘం వికారాబాద్ జిల్లా అద్యక్షుడు గాంగ్యనాయక్ అన్నారు.గురువారం వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల కేంద్రంలో హైదరాబాద్ రంగారెడ్డి మహబూబ్‌నగర్ శాసనమండలి అభ్యర్థి గుర్రం చెన్నకేశవరెడ్డికి వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ తెలంగాణ రాష్ట్రంలో విద్యాశాఖకు అనుబందంగా ఉన్న సర్వశిక్షా అభియాన్‌లో విధులు నిర్వహిస్తున్న అన్ని విభాగాల కాంట్రాక్ట్ ఉద్యోగుల సమస్యలతో కొట్టుమిట్టాడుతున్నారని వారి డిమాండ్లను సామరస్యపూర్వకంగా పరిశీలించి న్యాయం చేయాలని వేడుకున్నారు.ఉద్యోగ భద్రత,వేతనాల పెంపు తదితర డిమాండ్లను పరిష్కారం దిశగా కృషి చేయాలని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో పిఆర్‌టియు రాష్ట్ర జిల్లా నాయకులు సిఆర్‌పిలు మహిపాల్,కృష్ణయ్య,రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## మల్లాపూర్‌లో బస్తి సంపర్క్ అభియాన్ కార్యక్రమం

**కొత్తూర్, డిసెంబర్ 29, ప్రభాతవార్త :**

కొత్తూర్ మండలంలోని మల్లాపూర్ గ్రామంలో బీజేపీ పార్టీ జాతీయ నాయకత్వం ఆదేశాల మేరకు తెలంగాణ బీజేపీ రాష్ట్ర శాఖ పిలుపు మేరకు ఎస్సీ మోర్చా ఆధ్వర్యంలో బస్తి సంపర్క్ అభియాన్ కార్యక్రమాన్ని బీజేపీ కొత్తూర్ మండల అధ్యక్షులు మల్‌రెడ్డి మహేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో గురువారం ఎస్సీ వాడలో ఇంటి ఇంటికి తిరిగి నిర్వహించడం జరిగింది. ఈకార్యక్రమంలో ముఖ్యఅతిథులుగా మామిడి భీమ్‌రెడ్డి, అమ్దాపురం నర్సింహ్మాగౌడ్ పాల్గొన్నారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ.... దేశంలోని దళిత వర్గాల ప్రజలను ఉన్నతమైన స్థానంలో చూడాలనే సంకల్పంతో ప్రధాని నరేంద్రమోడీ నేతృత్వంలోని కేంద్ర బీజేపీ ప్రభుత్వ పథకాలు దళితుల కోసం ప్రవేశపెట్టిన సంక్షేమ కార్యక్రమాలు ప్రజలకు తెలియజేయాలనే ఉద్దేశ్యంతో ఈకార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈకార్యక్రమంలో పిస్నింటి నర్సింహ్మారెడ్డి, వెంకటేష్, పోచయ్య, మహేందర్‌రెడ్డి, జైపాల్‌రెడ్డి, మధుసూదన్, శివ, నవీన్, వరుణ్‌గౌడ్, విక్రమ్‌రెడ్డి, గోవర్ధన్‌రెడ్డి, అంజిరెడ్డి, శ్రీకర్‌రెడ్డి, ప్రవీణ్, కిష్టయ్య, సత్తయ్య, కృష్ణ, రవి, భాను, నవీన్, మహిపాల్‌రెడ్డి, గోపాల్‌రెడ్డి, పాండురంగారెడ్డి, చెన్నయ్య, ప్రజలు తదితరులు ఉన్నారు.

## అంగన్‌వాడీ కేంద్రంలో చోరీ



అంగన్‌వాడి కేంద్రంలో చోరికి గురైన దృశ్యం

**టేక్మాల్, డిసెంబరు 29,ప్రభాతవార్త:** అంగన్‌వాడీ కేంద్రంలో బుధవారం రాత్రి గుర్తు తెలియని దుండగులు తలుపులను పగులగొట్టి విద్యార్థులకు అందజేసే గుడ్లను, బాలమృతం బ్యాగులను దొంగిలించారు. ఈ మేరకు టెక్మాల్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఇది ఎక్కడో మూల ప్రాంతంలో కాదు పోలీస్ స్టేషన్ కూతవేటు దూరంలోని టెక్మాల్ అంగన్‌వాడీ కేంద్రంలో చోరీ సంఘటన చోటు చేసుకుంది. అంతేకాకుండా ఉన్నత పాఠశాలలో రాత్రి సమయంలో అసాంఘిక కార్యకాలపాలకు నిలయంగా మారింది. అక్కడ గుర్తుతెలియని వ్యక్తులు పాఠశాల క్రీడామైదానంలో విచ్చల విడిగా అసాంఘీక కార్యకాలపాలకు పాల్పతున్నట్లు స్థానికులు ఆరోపిస్తున్నారు. అంగన్‌వాడీ కేంద్రంలో చోరి, అకతాయిల అలజడి పోలీసులకు సవాలుగా మారింది.

## ఉరేసుకుని వ్యక్తి ఆత్మహత్య యత్నం

**హుస్నాబాద్, డిసెంబరు 29, ప్రభాతవార్త :** అంబేద్కర్ విగ్రహం మెట్లకు వ్యక్తి ఉరేసుకుని ఆత్మహత్యా యత్నం చేసుకున్న సంఘటన హుస్నాబాద్‌లోని అంబేద్కర్ చౌర్తలో కలకలం రేపింది. స్థానికుల కథనం ప్రకారం హుస్నాబాద్ మండలంలోని జిల్లలగడ్డ గ్రామానికి చెందిన మతిస్థిమితం సరిగ్గా లేని లేని వ్యక్తి లావుడ్య పాండు అంబేద్కర్ విగ్రహం ఎక్కే మెట్లకు ఉరేసుకుని ఆత్మహత్య యత్నానికి పాల్పడగా గమనించిన స్థానికులు పాండు ఉరిని అడ్డుకున్నారు.కొనఊపిరితో కొట్టుమిటా డుతున్న పాండును 108లో చికిత్స నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.ఇదిలా ఉండగా పాండు నిత్యం అంబేద్కర్ చౌరస్తాలోనే నిత్యం తిరుగుతూ ప్రతీ రోజు అంబేద్కర్ విగ్రహాన్ని శుభ్రం చేస్తుంటాడని స్థానికులు చెబుతున్నారు.

## నేడు మెటల్‌కుంటలో క్రిస్మస్ ప్రేమ విందు

**-ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే మాణిక్‌రావు**

**న్యాల్‌కల్, డిసెంబరు 29, ప్రభాతవార్త:** మండలంలోని మెటల్‌కుంట గ్రామంలో ఈ నెల 30వ తారీఖున క్రిస్మస్ ప్రేమ విందు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు గ్రామ సర్పంచ్, మండల సర్పంచులు ఫోరం ఉపాధ్యక్షులు పీటర్ రాజు తెలిపారు. సాయంత్రం 6 గంటలకు గ్రామంలోని మార్థినన ఫామ్ హౌజ్‌లో నిర్వహించే కార్యక్ర మానికి జహీరాబాద్ శాసన సభ్యులు కొనింటి మాణిక్‌రావు, మాజీ ఎమ్మెల్సీ స్వర్గీయ మహ్మద్ ఫరీదుద్దీన్ తనయుడు బిఆర్‌ఎస్ రాష్ట్ర నాయకులు మహ్మద్ తన్వీర్‌లు ముఖ్య అతిథులుగా హాజరవుతున్నారన్నారు. కార్యక్రమానికి న్యాల్‌కల్ మండల ఎంపిపి, జడ్పీటిసి సభ్యులు, మండలంలోని ఆయా గ్రామాల ప్రజాప్రతి నిధులు, బిఆర్‌ఎస్ నాయకులు హాజరవుతున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి ముఖ్య ప్రసంగీకులుగా కె భాస్కర్, బ్రదర్ ఆర్ ప్రభాకర్ పాల్‌లు హాజరవుతున్నారన్నారు.

## మాజీ ఎమ్మెల్సీకి ఘన నివాళులు



మాజీ ఎమ్మెల్సీ ఫరీదుద్దీన్‌కు నివాళులు అర్పిస్తున్న దృశ్యం

**జహీరాబాద్, డిసెంబరు 29, ప్రభాతవార్త:** మాజీ ఎమ్మెల్సీ, టిఆర్‌ఎస్ మాజీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి స్వర్గీయ మహ్మద్ ఫరీదుద్దీన్‌కు బిఆర్‌ఎస్ నాయకులు, ప్రజాప్రతినిధులు గురువారం ఘనంగా నివాళులు అర్పించారు. పట్టణంలోని ఆర్‌అండ్‌బి అతిథి గృహంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మహ్మద్ ఫరీదుద్దీన్ చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. మహ్మద్ ఫరీదుద్దీన్ జహీరాబాద్ ప్రాంత అభివృద్ధికి చేసిన సేవలను ఈ సందర్భంగా కొనియాడారు. అల్గోల్ చౌరస్తాలో ఒుబేర్ ఇస్మాయిల్ సహకారంతో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో డిసిఎంఎస్ చైర్మన్ మల్కాపురం శివకుమార్, జడ్పీటిసి సభ్యులు మోహన్‌రెడ్డి, బిఆర్‌ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## ఆర్టీసిలోనే ప్రయాణిద్దాం-ప్రైవేటుకు దూరంగా ఉందాం

**-నారాయణఖేడ్ డిపో మేనేజర్ మల్లేశయ్య**



ఆర్టీసి బస్సులో ప్రయాణిస్తున్న డిపో మేనేజర్ మల్లేశయ్య

**మనూర్, డిసెంబరు 29, ప్రభాతవార్త:** గ్రామా విద్యార్థులను ఆర్టీసి బస్సులోనే పంపుతూ తాము ప్రైవేటు వాహనాలతో ప్రయాణం చేయడం సరికా దని నారాయణఖేడ్ ఆర్టీసి డిపో మేనేజర్ మల్లేషయ్య విచారం వ్యక్తం చేశారు. గురువారం మండలంలోని ఎన్‌జి హుక్రానా గ్రామానికి ఆర్టీసి అధికారులతో చేరుకుని ప్రజలతో సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా మేనేజర్ మాట్లాడుతూ గ్రామం నుంచి విద్యార్థులు పాఠశాలలకు, కళాశాలలకు బస్‌పాసులు పొంది ఆర్టీసి బస్సులో ప్రయాణిస్తున్నారని, అయితే వారి కుటుంబ సభ్యులు మాత్రం ఆర్టీసిలో కాకుండా ప్రమాదకరమని తెలిసినా ప్రయివేటు వాహనాలను ఆశ్రయిస్తూ ప్రయాణం చేయడం సరికాదన్నారు. గ్రామానికి బస్సును నడిపుతున్నామని, అయితే కనీసం డిజిల్ ఖర్చులకు సరిపడా కూడా గ్రామం నుంచి ప్రయాణీకులు ఆర్టీసిలో ప్రయా ణించడం లేదని విచారం వ్యక్తం చేశారు. గ్రామాలకు బస్సు సౌకర్యం య దావిధిగా కొనసాగేందుకు గ్రామస్థులందరూ బస్సుల్లోనే ప్రయాణించాల ని వివరించారు. కార్యక్రమంలో డిపో మార్కెటింగ్ అధికారి పాండు తదితరులు ఉన్నారు.

## మిరుదొడ్డిలో నియోజకవర్గ స్థాయి టోర్నమెంట్

**మిరుదొడ్డి, డిసెంబర్ 29, ప్రభాతవార్త:** మెదక్ ఎంపి కొత్త ప్రభాకర్‌రెడ్డి సహకారంతో దుబ్బాక నియోజకవర్గ స్థాయి టెన్నిస్ బాల్ క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించడం జరుగుతుందని బిఆర్‌ఎస్ యూత్ మండల అధ్యక్షులు ధర్మారం కుమార్, తొగుట అత్మకమిటీ డైరెక్టర్ అనిల్, దౌల్తాబాద్ యూత్ నాయకులు ఖలీల్, చేగుంట సోషల్ మీడియా కన్వీనర్ యాదగిరిలు గురువారం తెలిపారు. మిరుదొడ్డి మండల కేంద్రంలో జనవరి 8న దుబ్బాక నియోజకవర్గం క్రికెట్ టోర్నమెంట్ జరుగుతుందన్నారు. నియోజకవర్గ పరిధిలోని అయా మండలాలకు చెందిన అసక్తిగల క్రీడాకారులు పేర్లు నమోదు చేసుకోవాలన్నారు. మొదటి బహుమతిగా రూ. 30 వేలు, రెండో బహుమతిగా రూ.20 వేలు నిర్ణయించడం జరిగిందన్నారు.ఎంట్రీ ఫీజ్ రూ.వెయ్యి జనవరి 5వ తేదీలోగా తమ తమ టీంలను ఎంట్రీ చేసుకోవాలన్నారు. దుబ్బాక నియోజకవర్గానికి చెందిన క్రీడాకారులు మాత్రమే పాల్గొనాలన్నారు. ఒక టీంలో అడిన క్రీడాకారుడు మరో టీంలో అడరాదన్నారు. పూర్తి వివరాలకు 99514411265, 9703368009, 9666987526, 9705560829 నంబర్లను సంప్రదించాలన్నారు.

## హాత్‌సే హాత్ జోడోను జయవంతం చేయాలి

**-కాంగ్రెస్ శ్రేణులకు బొల్లు కిషన్ పిలుపు**

**జహీరాబాద్, డిసెంబరు 29, ప్రభాతవార్త:** జనవరి 26వ తారీఖు నుంచి తెలంగాణ రాష్ట్రంలో నిర్వహించే హాత్‌సే హాత్ జోడో కార్యక్రమాన్ని ప్రతి కార్యకర్త విజయవంతం చేయాల్సిన అవసరం ఉందని కాంగ్రెస్ నాయకులు సూచించారు. గురువారం నియోజకవర్గ కేంద్రమైన జహీరాబాద్‌లో బ్లాక్ కాంగ్రెస్ (జహీరాబాద్, న్యాల్‌కల్ మండలాలు) ఆధ్వర్యంలో సన్నాహక సమావేశం నిర్వహించారు. జహీరాబాద్ నియోజకవర్గంలోని ఆయా మండలాల పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు హాజరు కాగా నాయకులు పలు సూచనలు చేశారు. వచ్చే శాసన సభ ఎన్నికల్లో శాసన సభపై కాంగ్రెస్ పార్టీ జండా ఎగిరేలా కృషి చేస్తున్న పిసిసి బాధ్యులతకు తమ వంతు సహకారం అందించాల్సిన అవసరం ఉంద న్నారు. టిఆర్‌ఎస్ ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలపు పాదయాత్రలో ప్రజలకు అర్థమయ్యేలా వివరించనున్నరన్నారు. కార్యక్రమంలో జహీరాబాద్ నియోజకవర్గ డిజిటల్ మెంబర్‌షిప్ ఇంచార్జి బొల్లు కిషన్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు హర్షద్ అలీ, జహీరాబాద్, ఝరాసంగం, మొగుడంపల్లి మండలాల ఎంపిపి అధ్యక్షులు గిరిధర్‌రెడ్డి, దేవదాస్, ప్రియాంక గుండారెడ్డి, పట్టణ, జహీరాబాద్, న్యాల్‌కల్, ఝరాసంగం, మొగుడంపల్లి, కోహీర్ మండలాల పార్టీ అధ్యక్షులు కండెం నర్సింలు, నరసింహారెడ్డి, బిరేదార్ శ్రీనివాస్‌రెడ్డి, హనుమంతరావు పాటిల్, రామలింగారెడ్డి, మక్సూద్, న్యాల్‌కల్ సొసైటీ చైర్మన్ సిద్దిలింగయ్యస్వామి, ఝరాసంగం జడ్పీటిసి సభ్యులు వనీల నరేష్, నాయకులు కొత్తపల్లి భాస్కర్‌రెడ్డి, హర్షద్ జమాపటేల్ తదితరులు పాల్గొన్నారు.



కాంగ్రెస్ నాయకులకు సూచనలు చేస్తున్న నాయకుల దృశ్యం



నిర్మాణ పనులకు శంఖుస్థాపన చేసిన ఎమ్మెల్యే దృశ్యం

## మసీదు నిర్మాణ పనులకు ఎమ్మెల్యే శంఖుస్థాపన

**అమీన్‌పూర్, డిసెంబర్ 29, ప్రభాతవార్త:**

కులం, మతం, వర్గం తేడా లేకుండా నియోజకవర్గంలో గుడి, మసీదు, చర్చీల నిర్మాణాలకు అభినవ దానకర్ణుడు వలే లక్షల రూపాయల సొంత నిధులను అందిస్తూ నియోజకవర్గంలో పరమత సహనాన్ని పెంపొందిస్తున్నారు ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి. అమీన్‌పూర్ మున్సిపల్ పరిధిలోని మున్సిపల్ కార్యాలయం ఎదుట గల అమీనా అలంగిర్ మసీదు పునఃనిర్మాణం కోసం 50లక్షల రూపాయలు సొంత నిధులతో నిర్మాణ పనులకు ఆయన శంఖుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి మాట్లాడుతూ అన్ని మతాల సారాంశం ఒక్కటేనని ప్రతి ఒక్కరు పరమత సహనాన్ని పాటించాలని కోరారు. భిన్నత్వంలో ఏకత్వం వలే పటాన్‌చెరు నియోజకవర్గం అన్ని వర్ణాల వారు సుఖ సంతోషాలతో జీవిస్తున్నారన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందిస్తున్నామని తెలిపారు. ఈ సమావేశంలో మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి, వైస్ చైర్మన్ నరసింహగౌడ్, ఆయా వార్డుల కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, మైనార్టీ మత పెద్దలు పాల్గొన్నారు.

## వీరశైవ లింగాయత్ లింగబలిజ ఓబిసి జాబితాలో చేర్చాలి




జంతర్ మంతర్ వద్ద ఓబిసి సాధనకై మహాధర్నా దీక్ష దృశ్యం

**సదాశివపేట, డిసెంబర్ 29, ప్రభాతవార్త:**

రాజ్యసభ సభ్యులు, జాతీయ బిసి సంక్షేమ సంఘం అధ్యక్షులు ఆర్.కృష్ణయ్య సారథ్యంలో జాతీయ బిసి సంక్షేమ సంఘం కన్వీనర్ గుజ్జకృష్ణ నేతృత్వంలో రాష్ట్ర సంఘం గౌరవ అధ్యక్షులు పట్లోళ్ల సంగమేశ్వర్, రాష్ట్ర అధ్యక్షులు ఈశ్వరప్ప అధ్యర్యంలో తెలంగాణ రాష్ట్రంలో బిసిలో ఉన్న వీరశైవ లింగాయత్, లింగబలిజ కులాన్ని కేంద్ర ఓబిసి జాబితాలో చేర్పించాలని దేశ రాజధాని న్యూ డిల్లీలోని జంతర్ మంతర్ వద్ద ఓబిసి సాధనకై మహాధర్నా దీక్ష కార్యక్రమంలో వీరశైవ లింగాయత్, లింగ బలిజలు పెద్ద ఎత్తున దీక్షలో కూర్చోన్నారు. వీరశైవ లింగాయత్‌లను ఒబిసిలో కలిపేంత వరకు పోరాటం ఆగదని గౌరవ అధ్యక్షులు పట్లోళ్ళ సంగమేశ్వర్, రాష్ట్ర అధ్యక్షులు ఈశ్వరప్పలు తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా వీరశైవ లింగాయత్‌లు, లింగ బలిజల కులస్థులు చరిత్ర సృష్టించారు. ఈ కార్యక్రమానికి బిసి నాయకులు మాజీ రాజ్యసభ సభ్యులు హన్మంత్‌రావు ముఖ్యఅతిథిగా హాజరై న్యాయమైన డిమాండ్లకు మద్దతు తెలిపారు.

## గ్రామాల్లో బెల్టు తీయాల్సిందే!

**అందోలు ఎమ్మెల్యే చంటి క్రాంతికిరన్**



సర్వసభ్య సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే చంటి క్రాంతికిరన్

**జోగిపేట, డిసెంబర్ 29, ప్రభాతవార్త:** గ్రామాల్లో బెల్టుషాపుల వల్ల అనేక ఇబ్బందులు తలెత్తుతున్నాయని, తీవ్రమైన సంఘటనలు చోటు చేసుకుంటున్నాయని, పచ్చని సంసారాల్లో బెల్టు షాపులు చిచ్చు పెడుతున్నాయని, వీటిపై చర్యలు చేపట్టాలని, ఏగ్రామంలో కూడా ఇకముందు బెల్టుషాపులు నడవకుండా చూడాలని ఎక్సైజ్ అధికారులను అందోలు ఎమ్మెల్యే చంటి క్రాంతికిరన్ హెచ్చరించారు. గురువారం అందోలు ఎంపిపి బాలయ్య అధ్యతన మండల పరిషత్ కార్యాలయంలో మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ముఖ్య అతిథగా పాల్గొన్న ఎమ్మెల్యే చంటి క్రాంతికిరన్ మాట్లాడుతూ ఏ గ్రామంలోనైనా బెల్టు షాపులు నిర్వహిస్తే కేసులు నమోదు చేయాలని హెచ్చరించారు.సమిష్టి కృషితో అభివృద్ధి పనులు చేసుకోవాలన్నారు. పాఠశాల భవనాలకోసం ప్రభుత్వం కోట్ల రూపాయలు మంజూరు చేస్తుందని తెలిపారు. వైద్య రంగానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని, ప్రభుత్వ ఆసుపత్రుల్లో వైద్యసేవలు మెరుగుపడ్డాయని అన్నారు. వ్యవ సాయాన్ని ప్రోత్సహించాలనే ఉద్దేశంతోనే రైతుబంధు లాంటి బృహత్తర పథకాన్ని ఎక్కడాలేని విధంగా రాష్ట్రంలో అమలు చేస్తున్నట్లు తెలిపారు. రైతుల శ్రేయస్సు కోసం అన్ని రకాల సంక్షేమ కార్యక్రమాలను ప్రభుత్వం చేపడుతుందని తెలపారు. ఉపాధ్యక్షులు మహేశ్వర్‌రెడ్డి, డిసిఎంఎస్ డైరెక్టర్ జగన్‌మోహన్‌రెడ్డి, తహశీల్దారు వెంకటేశం, ఎంపిడివో సత్యనారాయణ పాల్గొన్నారు.

## బీసీ గురుకుల పాఠశాల ఏర్పాటు చేయాలి

**మంత్రి హరీష్ రావుకు వినతి**

**అల్లాదుర్గం, డిసెంబర్ 29, ప్రభాతవార్త:**

మెదక్ జిల్లా మండల కేంద్రమైన అల్లాదుర్గంలో బీసీ గురుకుల పాఠశాల ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాని కోరుతూ అల్లాదుర్గం అసెంబ్లీ నియోజకవర్గ ఇంఛార్జ్ సాధన సమితి అధ్యక్షులు కంచరి బ్రహ్మం గురువారం మంత్రి హరీష్ రావు కు పోస్ట్‌కార్డు ద్వారా వినతిపత్రాన్ని పంపినట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం నాలుగు సంవత్సరాల క్రితం బీసీ గురుకుల పాఠశాల ప్రతినియోజకవర్గానికి మంజూరు చేసిందని అల్లాదుర్గం మండల కేంద్రంగా పేద, బడుగు, బలహీన వర్గాల విద్యార్థులకు విద్యాబోధన కోసం ఏర్పాటైన ఈ బీసీ గురుకుల పాఠశాల పాలకుల నిర్లక్ష్యంవల్ల సంగారెడ్డి జిల్లాలోని పటాన్‌చెరు మండలం పెద్దకంజర్ల గ్రామంలో కొనసాగుతుందని ఆయన తెలిపారు. ఈ ప్రాంతానికి చెందిన సుమారు నాలుగు వందల మంది విద్యార్థులు ఈ పాఠశాలల్లో విద్య అభ్యసిస్తూన్నారని, ఇదే భవనంలో పటాన్‌చెరు, మియాపూర్ గురుకుల పాఠశాల కొనసాగించడం వల్ల 13 వందల మంది విద్యార్థులు ఒకే భవనంలో ఉండడంతో విద్యను అభ్యసించే విద్యార్థులకు తీరని నష్టం జరుగుతుందని ఆయన ఆవేధన వ్యక్తం చేశారు. గతం వారం రోజుల క్రితం పాఠశాలను సందర్శించి, విద్యార్థుల సమస్యలు తెలుసుకోవడం జరిగిందని, జిల్లాలు దాటి సుధీరప్రాంతంలో ఈ పాఠశాల ఉండడం వల్ల విద్యార్థులు, తల్లిదండ్రులు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, వెంటనే ఈ పాఠశాలను అల్లాదుర్గంలో ఏర్పాటు చేసేలా మంత్రి హరీష్ రావు ప్రత్యేక చొరవ తీసుకొవాలని ఆయన కోరారు. తాత్కలిక భవనంలో కొనసాగుతున్న ఈ పాఠశాలకు 10 ఎకరాల స్థలాన్ని వెంటనే స్వీకరించేలా ఆదేశాలు ఇవ్వాలని, అలాగే భవన నిర్మాణానికి వెంటనే నిధులు మంజూరు చేసి, పేద విద్యార్థులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని బ్రహ్మం కోరారు. వచ్చే విద్య సంవత్సరం వరకు అల్లాదుర్గంలోని ఎస్సీ బాలికల వసతి గృహంలో 6 మంది విద్యార్థులు మాత్రమే ఉన్నారని, ఈ గురుకుల పాఠశాలను ఈ వసతి గృహంలో సర్దుబాటు చేసేలా చర్యలు తీసుకునేలా అధికారులకు ఆదేశించాలని, ఈ ప్రాంతం విద్యార్థులకు న్యాయం జరిగిలే చర్యలు తీసుకోవాలని మంత్రి హరీష్ రావు కు పంపిన వినతిపత్రంలో బ్రహ్మం కోరారు.

## అంధకారంలో గౌడ్‌గామ్ ఎస్సీ కాలనీ

**నాగల్‌గిద్ద, డిసెంబరు 29, ప్రభాతవార్త:** విద్యుత్ అధికారుల నిర్లక్షంతో మండలంలోని గౌడ్‌గామ్ గ్రామంలోని ఎస్సీ కాలనీ అంధకారంలో మగ్గు తోందని గ్రామ సర్పంచ్, గ్రామస్థులు ఆందోళన వ్యక్తం చేశారు. గ్రామంలోని ఎస్సీ కాలనీతో పాటు గ్రామ పంచాయితీ కార్యాలయానికి సైతం విద్యుత్ సరఫరా కావడం లేదనివారు విచారం వ్యక్తం చేశారు. విద్యుత్ అధికారులను ప్రభాతవార్త సంప్రదిస్తే అందుబాటులో లేరు. అధికారులు స్పందించి గ్రామంలో అంధాకారం తొలగిపోయేలా చర్యలు తీసుకోవాలని సర్పంచ్ సూచించారు.



ప్రాథమిక పాఠశాలను పరిశీలిస్తున్న అదనపు పాలనాధికారి ప్రతిమాసింగ్

## నిర్ణీత సమయంలో పనులు పూర్తి చేయాలి

**అదనపు పాలనాధికారి ప్రతిమాసింగ్**

**చిన్నశంకరంపేట, డిసెంబర్ 29, ప్రభాతవార్త:**

మనఊరు- మనబడి ద్వారా ఎంపిక అయిన పాఠశాలలో నిర్ణిత సమయంలోగా పనులు పూర్తి చేయాలని జిల్లా అధనపు పాలనాధికారి ప్రతిమాసింగ్ అధికారులకు సూచించారు. గురువారం చిన్నశంకరంపేట మండల పరిధిలోని గజగట్లపల్లి, దరిపల్లి, మడూరు, జంగరాయితండా,అంబాజీపేట గ్రామాలలోని పాఠశాలలో చేపట్టిన అభివృద్ధి పనులను ఆమె పరిశీలించారు. ఉపాధ్యాయులు సమయ పాలన పాటిస్తూ పాఠశాలకు క్రమం తప్పకుండా హాజరు కావాలని, విదుల పట్ల అలసత్వం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు, ఆమె వెంట డీఈ పాండు రంగారెడ్డి, ఏఈ విజయ్‌కుమార్, ఎంపీడీవో గణేష్‌రెడ్డిలు ఉన్నారు.

## మోతిమాత జాతరకు ఏర్పాట్లు చేయాలి

**-జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్**



అధికారులకు సూచనలు జారీ చేస్తున్న జిల్లా కలెక్టర్ శరత్ దృశ్యం

**జహీరాబాద్, డిసెంబరు 29, ప్రభాతవార్త:** జహీరాబాద్ నియోజకవర్గంలోని మొగుడంపల్లి మండలంలోని ఉప్పరపల్లి తండాలో గిరిజనుల ఆరాధ్యదైవం మోతిమాత జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా తగు ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ శరత్ సూచించారు. ఆర్థిక శాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు ఆదేశాల మేరకు జిల్లా కలెక్టర్ గురువారం తండాలోని ఆలయ ఆవరణలో ఆయా శాఖల అధికారులతో ప్రత్యేకంగా సమావేశం అయి జారత విజయవంతంగా ముగిసేలా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అధికారులకు వివరించారు. ఆలయ పరిసరాల్లో పారిశుద్య పనులు పకడ్బందీగా నిర్వహించాలన్నారు. జాతరలో ట్రాఫిక్ సమస్య ఉత్పన్నం కాకుండా చూడాలని పోలీసు అధికారులకు సూచించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్‌లు రాజర్షిషా, వీరారెడ్డి, ఆర్‌డిఓ రమేశ్‌బాబు, డిఎస్‌పి రఘు, సిఐ తోట భూపతి, చిరాగ్‌పల్లి ఎస్ఐ కాశీనాథ్, జడ్పీటిసి సభ్యులు అరుణ విజయమోహన్‌రెడ్డి, డిసిసిబి డైరెక్టర్ కిషన్ పవార్, సర్పంచ్ శంకర్‌నాయక్, తహసీల్దార్ ప్రేమ్‌కుమార్, ఆలయ కమిటి బాధ్యులు, ఆయా శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు. అంతకు ముందు జిల్లా కలెక్టర్ శరత్ ఆలయంలో అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులతో కలిసి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు.

## పది ఫలితాల్లో మొదటి స్థానంలో నిలుద్దాం

**మంత్రి హరీష్‌రావు ఉత్తరం**

**సిద్దిపేట రూరల్, డిసెంబర్ 29, ప్రభాతవార్త :**

ఈ యేడు కూడా పదో తరగతి ఫలితాల్లో రాష్ట్ర స్థాయిలో మొదటి స్థానంలో నిలుద్దామని మంత్రి హరీష్‌రావు వినూత్న కార్యక్రమానికి మరో మారు శ్రీకారం చుట్టారు. రాష్ట్రంలో ఈ యేడు కూడా పదో తరగతి ఫలితాల్లో మొదటి స్థానంలో నిలిచేలా జిల్లా విద్యాశాఖ అధికారులకు దిశానిర్దేశం చేస్తూ విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహించడంతో పాటు అల్పాహారం అందిస్తూ ప్రణాళిక బద్దంగా ముందుకు సాగుతున్నారు. అలాగే తల్లిదండ్రులకు మనోధైర్యం.. విద్యార్థుల్లో అత్మవిశ్వాసం నింపేలా హరీష్‌రావు నేరుగా ఉత్తరాలు రాస్తున్నారు. మీ భవిష యత్‌కు పునాది పదో తరగతేనని లేఖలో పేర్కొన్నారు. మీ పిల్లల బంగారు భవిష్యత్ అందించేందుకు మీ శ్రమ వెలకట్టలేనిదని పిల్లలకు నాణ్యమైన విద్య అందితేనే వారి భవిష్యత్ బాగుటుందని లేఖలో పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలలో విద్య బలోపేతానికి అనేక చర్యలు తీసుకోవడం జరుగుతుందని మంత్రి వివరించారు. పాఠ్యాంశాలలో వెనుకబడిన విద్యార్థుల కోసం ఉదయం, సాయంత్రం అల్పాహారం అందిస్తూ ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మీ పిల్లలకు అర్థం కానీ సబ్జెక్టును ఉపాధ్యాయులను సంప్రదించి నివృత్తి చేసుకోవాలన్నారు. పిల్లల భవిష్యత్ కోసం తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. పిల్లలను టీవికి, సెల్‌ఫోన్ విందు, వినోదాలకు దూరంగా ఉంచాలన్నారు.



సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహిస్తున్న కలెక్టర్ శరత్

## మన ఊరు-మన బడిమోడల్ స్కూల్స్ ప్రారంభానికి సిద్ధం చేయాలి : కలెక్టర్

**సంగారెడ్డి బ్యూరో, డిసెంబర్ 29, ప్రభాతవార్త:** జిల్లాలో మన ఊరు-మన బడిలో చేపట్టిన మోడల్ స్కూల్స్‌ను ప్రారంభించడానికి అన్ని హంగులతో సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ శరత్ సంబంధిత అధికారులకు ఆదేశించారు. గురువారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో అదనపు కలెక్టర్ రాజర్షి షాతో కలిసి మన ఊరి-మన బడి పనులు పురోగతి, ఎఫ్‌టిఓల జనరేట్, మోడల్ స్కూల్స్ పనులు పురోగతి, తదితర అంశాలపై కలెక్టర్ విద్య, ఇంజనీర్ శాఖల అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ నియోజకవర్గం వారీగా మన ఊరు-మన బడి లో చేపట్టిన పాఠశాలలు, మోడల్ పాఠశాలల పనుల పురోగతి, పూర్తిఅయినవి, ఇప్పటివరకు చేసిన పనులకు అప్లోడ్ చేసిన ఎఫ్ టిఓల వివరాలను సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. పనులను వేగవంతం చేయాలని, పూర్తయిన పనులకు వెంట వెంటనే ఎఫ్‌టిఓ (పండు ట్రాన్స్ఫర్ ఆర్డర్స్)లను అప్లోడ్ చేయాలని సూచించారు. మన ఊరు-మన బడిలో చేపట్టిన 66 మోడల్ స్కూల్స్ పనులను జనవరి, 5 లోగా పూర్తిచేసి ప్రారంభానికి సిద్ధం చేయాలన్నారు. ఆయా మోడల్ స్కూల్స్‌కు సంబంధించి ఫెయింటింగ్ తదిత పనులను చేయాల్సిన బాధ్యత విద్యాశాఖ అధికారులదని స్పష్టం చేశారు. ఏఈలు, సంబంధిత కాంట్రాక్టర్లతో సమావేశాలు నిర్వహించి పనులను వేగవంతం చేయాలని ఇంజనీరింగ్ అధికారులకు ఆదేశించారు. మన ఊరు-మన బడి పనులు పురోగతిని ఎప్పటికప్పుడు ఫాలప్ చేయాలని అదనపు కలెక్టర్ రాజర్షి షా కు సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్ట ర్ రాజర్షి షా, జిల్లా విద్యాశాఖ అధికారి రాజేష్, ఇంజనీరింగ్ శాఖల ఈఈలు, డిఈలు, ఎంఈఓలు, విద్యాశాఖ్ ప్లానింగ్ కో-ఆర్డినేటర్ పాల్గొన్నారు.



మిషన్ భగీరథ డిఇకి వినతి పత్రం అందచేస్తున్న నీటి ట్యాంకర్ల యజమానుల దృశ్యం

## గొంతులు తడిపినా జేబులోకి రాని డబ్బులు

**-మూడేండ్లు దాటినా స్పందించని అధికారులు**

**-మిషన్ భగీరథ డిఇకి వినతి**

**జహీరాబాద్, డిసెంబరు 29, ప్రభాతవార్త:** తాగునీటి కోసం ప్రజలు తహ తహ లాడుతుంటే అధికారుల సూచనల మేరకు ట్యాంకర్ల ద్వార తాగు నీటిని సరఫరా చేసి ప్రజల గొంతులు తడిపి మూడేండ్లు కావస్తున్నా తమ జేబు ల్లోకి డబ్బులు రావడం లేదని నాటి ట్యాంకర్ల యజమానులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గురువారం పట్టణంలోని మిషన్ భగీరథ కార్యాలయానికి చేరుకుని డిఇకి ట్యాంకర్ల యజమానులు వినతి పత్రం అందచేశారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని ఆయా మండలాల్లోని గ్రామాల ట్యాంకర్ల యజమానులు టి నారాయణ, సుదర్శన్‌రెడ్డి, రాజేందర్‌సింగ్, మహిపాల్‌రెడ్డి, అమృత్‌రావు తదితరులు మాట్లాడుతూ 2019-20 సంవత్సరంలో నియోజకవర్గంలోని ఆయా గ్రామాల్లో తాగునీటిని ట్యాంకర్ల ద్వార సరఫరా చేశామన్నారు. వడ్డీలకు అప్పులు చేసి తాగునీటి సరఫరా చేశామన్నారు. కరోనా సమయంలో ప్రాణాలను లెక్కచేయకుండా గ్రామాల్లోకి వెళ్లి ఇంటింటికి నీటిని సరఫరా చేశామని గుర్తు చేశారు. నీటిని సరఫరా చేసి మూడు సంవత్సరాలు గడియవస్తున్నా అధికారులు తమకు బిల్లులు చెల్లించకపోవడం ఏమిటని వారు ప్రశ్నించారు. సంబంధిత అధికారులకు పలు మార్లు విన్నవించుకున్నా స్పందించడం లేవని ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి తమకు రావాల్సిన బిల్లులను వెంటనే చెల్లించాలని ట్యాంకర్ల యజమానులు డిమాండ్ చేస్తున్నారు.

## బ్యాంక్ రుణాలను సద్వినియోగం చేసుకోవాలి

**-డిసిసిబి బ్యాంక్ మేనేజర్ వెంకటేశం**



ప్రజలకు బ్యాంకు పట్ల అవగాహన కల్పిస్తున్న డిసిసిబి బ్యాంక్ మేనేజర్

**ఝరాసంగం, డిసెంబరు 29, ప్రభాతవార్త:** ప్రజలు బ్యాంక్‌లో రుణాలు పొంది ఆర్థికంగా ఎదగాల్సిన అవసరం ఉందని డిసిసిబి బ్యాంక్ మేనేజర్ వెంకటేశం అన్నారు. గురువారం మండల పరిధిలోని కమాల్‌పల్లిలో ఆర్థిక, అక్షరాస్యతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మేనేజర్ వెంకటేశం మాట్లాడుతూ బ్యాంక్‌లో పొదుపు చేసుకుంటే భవిష్యత్తులో ప్రతి పైసా పనికి వస్తుందన్నారు. పొదుపుతో కలిగే ప్రయోజనాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సంగ్రామ్ పాటిల్, ఎంపిటిసి సభ్యులు మారుతిరావు పాటిల్, రైతు సమన్వయ సమితి అధ్యక్షులు సుభాష్‌రావు పాటిల్, గ్రామస్థులు విజయ్‌పాటిల్, అశోక్‌రావు, టి పాండు, పంచాయితీ కార్యదర్శి నవీద్, సొసైటీ సిఈఓనిస్సార్ హైమద్ తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ నిర్మాణాలకు ఎంపిఓ అడ్డుకట్ట



అక్రమ నిర్మాణాలను అడ్డుకుంటున్న ఎంపిఓ

**కంది, డిసెంబరు 29, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన కంది గ్రామ శివారులో జాతీయ రహదారి పక్కలో అక్రమంగా నిర్మిస్తున్న నిర్మాణాలను ఎంపిఓ మహేందర్‌రెడ్డి అడ్డుకున్నారు. అక్రమ నిర్మాణాలు కొనసాగుతున్నాయన్న అరోపణలకు స్పందించి ఎంపిఓ సంఘటన స్థలానికి చేరుకుని పనులను నిలిపివేయించారు. నిర్మాణ దారుల వద్ద నిర్మాణాలకు సంబంధించి ఎలాంటి అనుమతి పత్రాలు లేకపోవడంతో అధికారి పనులను నిలిపివేయాలని, మరో మారు నిర్మాణ పనులు ప్రారంభిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.

## బాధిత కుటుంబానికి పరామర్శ

**తొగుట, డిసెంబర్ 29, ప్రభాతవార్త :**

మండల పరిధిలోని లింగాపూర్‌లో ఇటీవల రమణించిన తగరం శ్రీశైలం కుటుంబాన్ని మార్కెట్ కమిటీ చైర్మన్ దోమల కొమురయ్య, మండల బిఆర్‌ఎస్ పార్టీ అధ్యక్షులు జీడిపల్లి రాంరెడ్డి, వైస్ ఎంపిపి బాసిరెడ్డి శ్రీకాంత్‌రెడ్డి, రైతుబంధు అధ్యక్షులు బోదనం కనకయ్య, మండల ఎంపిటిసిల ఫోరం అధ్యక్షులు కంకణాల నర్సింలు గురువారం పరామర్శించి ఓదార్చారు. శ్రీశైలం కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. రైతు బీమా పథకం ద్వారా బాధిత కుటుంబానికి రూ. 5 లక్షల సహాయం అందుతుందన్నారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులు బిక్కనూరు రజిత శ్రీశైలం, తగరం అశోక్, సంతోష్ యాదవ్,నవీన్‌కుమార్, చంద్రయ్య, గురువారెడ్డి, స్వామి, గురుమూర్తి పాల్గొన్నారు.

